

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 162 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 19 అక్టోబర్ 2025 | వెల : 4/-



# బంద్ ప్రశాంతం

## బీసీ రిజర్వేషన్ల పోరు.. తెలంగాణలో నిలిచిన బస్సులు

- స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు బీసీల పట్టు
- 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో తెలంగాణ బంద్‌కు పిలుపు
- రాష్ట్రవ్యాప్తంగా డిపోలకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు
- బంద్‌కు బీఆర్ఎస్ సహా పలు పార్టీలు, సంఘాల మద్దతు
- మూతపడిన దుకాణాలు.. స్తంభించిన జనజీవనం



హైదరాబాద్

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ప్రధాన డిమాండ్‌తో తెలంగాణలో ఈరోజు బంద్ కొనసాగుతోంది. బీసీ సంఘాలు 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో ఇచ్చిన పిలుపునకు రాష్ట్రవ్యాప్తంగా అనూహ్య స్పందన లభించింది. బంద్ ప్రభావంతో ప్రజా రవాణా వ్యవస్థ - మిగతా3లో





## సింగరేణి ఉద్యోగులందరికీ

# దీపావళి బోనస్



- ఒకోక్క కార్మికుడికి లక్ష మూడు వేల చెల్లింపు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- కార్మికుల ఖాతాలో బోనస్ చెల్లింపునకు యాజమాన్యం సర్క్యులర్ విడుదల
- తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా ఉన్న సింగరేణి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయూత అందిస్తోంది

హైదరాబాద్

దీపావళి బోనస్ కోసం 400 కోట్లు వెచ్చించనున్న సింగరేణి. అక్టోబర్ 18వ తేదీన కార్మికుల ఖాతాలో బోనస్ చెల్లింపునకు యాజమాన్యం సర్క్యులర్ విడుదల. దీపావళికి ముందు సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం మరొక తీపి కబురు.దీపావళి బోనస్ గా పిలుచుకునే పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ పి.ఎల్.ఆర్, స్కీం బోనస్ కింద ఒక్కొక్క కార్మికునికి 1.03 లక్షల రూపాయల బోనస్ ను చెల్లింపునకు సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేసినట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. సింగరేణి ఉద్యోగులందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా - మిగతా3లో



## జీఎస్టీ ధమాకాతో రికార్డు స్థాయిలో కొనుగోళ్లు

- సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగింది
- జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టాం
- దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోంది
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

# రేవంత్ రెడ్డి అసహనం



- అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం
- ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళైనా కొందరు అధికారుల తీరులో మార్పు రాలేదు
- సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దు

- అభివృద్ధి పనుల అమలులో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు
- సీఎస్, సీఎంవో కార్యదర్శులతో ముఖ్యమంత్రి సమావేశం
- సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దని హితవు
- ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని, పనుల పురోగతిని సమీక్షించాలి
- కీలక దస్త్రాలు, పనులు ఎక్కడా ఆగిపోవడానికి వీల్లేదు
- కేంద్రం నుంచి గ్రాంట్లు, నిధులు రాబట్టుకునే కార్యాచరణను వెంటనే చేపట్టాలి
- ఇకపై సీఎస్, సీఎంవో అధికారులు ప్రతివారం నివేదికలు అందించాలి

హైదరాబాద్

ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులను అమలు చేయటంలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని అధికారుల్ని ఆదేశించారు సీఎం రేవంత్‌రెడ్డి. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో అలసత్వాన్ని సహించేది లేదన్నారు. అన్ని విభాగాల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగ అధిపతులను హెచ్చరించారు సీఎం రేవంత్. ' ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి - మిగతా3లో



## ఆ బిల్లుపై కేంద్రం మనసు పెడితేనే

# బీసీలకు న్యాయం

- ఆమనగల్లులో బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో బంద్
- బంద్‌కు మద్దతు ప్రకటించిన మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే నారాయణరెడ్డి
- 42% బీసీ రిజర్వేషన్లకు కేంద్రమే అడ్డంకి అని మంత్రి ఆరోపణ

హైదరాబాద్

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని, కావాలనే అడ్డుపడుతోందని రాష్ట్ర మంత్రి - మిగతా3లో

## కొత్త ముసుగులో 'జంగల్‌రాజ్'

- "గత పాలనలో బిహార్ ఓ గుంతలా మారింది
- 20 ఏళ్లలో దీన్ని పూడ్చాం. ఇప్పుడు బలమైన పునాదులపై నిర్మాణాలు చేపడతాం
- కొత్త ముసుగు ధరించి.. ఆటవిక రాజ్యాన్ని తిరిగి తీసుకురావాలని ఆశిస్తున్నవారిని ఓటర్లు నమ్మొద్దు : కేంద్ర మంత్రి అమిత్ షా



## పాక్‌లోని ప్రతి అంగుళం.. బ్రహ్మోస్ రేంజ్‌లోనే



- భారతీయ సైనిక బలగాలకు బ్రహ్మోస్ ఓ పిల్లర్‌లా మారింది
- కలలను నిజం చేసే పరిస్థితి ఏర్పడింది
- మిస్సైల్ ఇంటిగ్రేషన్, టెస్టింగ్, ఫైనల్ క్వాలిటీ చెకింగ్‌కు కావాల్సిన అన్ని ఆధునిక సదుపాయాలు ఉన్నాయి
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

## మద్యం దుకాణాల దరఖాస్తులకు భారీ స్పందన



హైదరాబాద్

మద్యం దుకాణాల దరఖాస్తులకు భారీ స్పందన వచ్చింది. నిన్నటి వరకు 50 వేల దరఖాస్తులు వచ్చాయి. ఈ రోజు మరో 50 వేల దరఖాస్తులు వస్తాయని ఎక్సైజ్ శాఖ అంచనా. ఒక్కో దరఖాస్తుకు మూడు లక్షల రూపాయలుగా - మిగతా3లో

# జీఎస్టీ ధమాకాతో రికార్డు స్థాయిలో కొనుగోళ్లు



ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టామన్నారు. అందువల్లే వినియోగదారులు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు. జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్ అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో దేశమంతా పండగ వాతావరణం నెలకొందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన దీపావళి కానుక అని పీయూష్ గోయల్ అన్నారు. జీఎస్టీ డబుల్ ధమాకాతో మోదీ దేశప్రజల ఇంటికి లక్ష్మీదేవిని తీసుకువచ్చారన్నారు. జీఎస్టీ సంస్కరణలు అన్ని రంగాల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని..వీటితో దేశంలోని అన్ని రంగాలు లాభపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ సమయంలో దేశంలో వినియోగం, డిమాండ్ ఎలా పెరుగుతుందనే దాని గురించి అనేక అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలో వినియోగం పెరుగుతోందని.. ఈ ఏడాది దాదాపు రూ.20 లక్షల కోట్ల అదనపు వినియోగం జరిగే అవకాశం ఉందని అన్నారు. అమెరికాకు స్మార్ట్‌ఫోన్‌లను ఎగుమతి చేయడంలో భారత్ తన పొరుగు దేశాన్ని అధిగమించిందని చైనాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇది దేశం సాధించిన అతిపెద్ద విజయమన్నారు. స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే పలు అతిపెద్ద కంపెనీలు వాటి తయారీలో దాదాపు 20శాతాన్ని భారత్‌లోనే చేపడుతున్నాయని పేర్కొన్నారు.

**రైతులకు బ్యాంకులు రుణాలు ఎందుకు ఇవ్వవంటే..**

భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి, గ్రామీణ అభివృద్ధిని పెంచడానికి వ్యవసాయ రుణాలు చాలా ముఖ్యం. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బ్యాంకులను వ్యవసాయ రుణాలు పెంచాలని తరచుగా ఆదేశిస్తున్నారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు సకాలంలో రుణం అందడం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు, రైతుల జీవనోపాధికి కీలకం. అయితే ఈ దిశగా కేంద్రం చేస్తున్న కృషికి అనుగుణంగా బ్యాంకులు వీటి పంపిణీని ఆశించినంతగా పెంచడం లేదు. అందుకు కొన్ని సవాళ్లను ఎదురవుతున్నాయనే వాదనలున్నాయి.

**నాన్-పెర్ఫార్మింగ్ అసెట్స్ భయం**

వ్యవసాయ రంగంలో అతివృష్టి, అనావృష్టి వంటి ప్రకృతి వైపరీత్యాలు, ప్రభుత్వాల రుణమాఫీ పథకాల ప్రకటన కారణంగా రుణాలు తిరిగి చెల్లించడంలో విఫలమయ్యే ప్రమాదం ఉంటుంది. దీని ఫలితంగా బ్యాంకులకు మొండి బకాయిలు పెరిగే అవకాశం ఉంది. పెద్ద పరిశ్రమల మొండి బకాయిలతో పోలిస్తే రైతుల మొండి బకాయిలు తక్కువగా ఉన్నప్పటికీ బ్యాంకులకు ఇది ఆందోళనగా మిగిలిపోతుంది.

**రుణాల దుర్వినియోగం**

కొందరు రుణగ్రహీతలు వ్యవసాయం పేరుతో బంగారం తాకట్టు రుణాలు తీసుకుని వాటిని రియల్ ఎస్టేట్ లేదా ఇతర వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం (ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో) బ్యాంకు అధికారులు తనిఖీల్లో గుర్తిస్తున్నారు. దీనివల్ల రుణం పొందిన ప్రయోజనం నెరవేరకపోవడం, రాయితీ వడ్డీ పథకాలు దుర్వినియోగం అవుతున్నాయి. ఈ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ఆర్‌బీఐ కఠిన మార్గదర్శకాలు తీసుకువచ్చింది.

**పూచీకత్తు సమస్యలు**

చిన్న, సన్నకారు రైతులకు, కౌలు రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు లేకపోవడంతో బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయి. కౌలు రైతుల విషయంలో సరైన ధ్రువీకరణ వ్యవస్థ లేకపోవడంతో వారికి రుణాలు అందడం లేదు.

వ్యవసాయ క్షేత్రాల పరిశీలన సవాళ్లు

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రుణాల పంపిణీ తర్వాత అవి నిజంగా వ్యవసాయ అవసరాలకు వాడుతున్నారా లేదా అని తనిఖీ చేయాలి. అందుకు బ్యాంకులకు తగినంత మానవ వనరులు, మౌలిక సదుపాయాలు లేకపోవడం ఒక సమస్యగా ఉంది.

**రుణమాఫీ జాప్యం**

గత ప్రభుత్వాల హయాంలో రుణమాఫీ పథకాలు ప్రకటించినప్పటికీ వాటి అమలులో జాప్యం జరుగుతుంది. దానివల్ల రైతులు పాత రుణాలను రెన్యూవల్ చేసుకోలేకపోతున్నారు. దీని ఫలితంగా బ్యాంకులు కొత్త రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయి.

# మా త్యాగాలను అర్థం చేసుకోలేదు

## అఫ్గాన్‌తో ఘర్షణల వేళ వాపోయిన పాక్ మంత్రి



అఫ్గానిస్థాన్-పాకిస్థాన్ మధ్య ఘర్షణలు మరోసారి భగ్గుమన్నాయి. ఈ రెండు దేశాల మధ్య శుక్రవారం సాయంత్రం కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిన నేపథ్యంలో పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ అఫ్గాన్‌కు వార్నింగ్ ఇచ్చారు అలాగే తమ త్యాగాలను తాలిబన్ ప్రభుత్వం అర్థం చేసుకోలేదన్నారు. ఈ సందర్భంగా మరోసారి భారత్‌పైనా ఆరోపణలు చేశారు. "ఇకనుంచి నిరసన తెలియజేయడాలు, శాంతి కోసం పిలుపునివ్వడాలు ఉండవు. కాబుల్‌లో మా ప్రతినిధుల బృందం పర్యటించదు. ఉగ్రవాదానికి మూలం ఎక్కడ ఉన్నా.. భారీ మూల్యం చెల్లించక తప్పదు భారత్‌కు కాబుల్ అనుబంధ సంస్థలా వ్యవహరిస్తోంది. రెండూ కలిసి పాక్‌కు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నాయి. తెహ్రీకీ తాలిబన్ పాకిస్థాన్ కూడా ఈ కుట్రలో భాగమవుతుంది. ఇప్పుడు అఫ్గాన్‌ను పాలిస్తున్నవారు (తాలిబన్లు) ఒకప్పుడు మాపై ఆధారపడ్డారు. మా దేశంలో తలదాచుకున్నారు. అఫ్గాన్‌తో గతంలో మాదిరిగా సంబంధాలు కొనసాగించలేం" అని సామాజిక మాధ్యమాల వేదికగా వ్యాఖ్యలు చేశారు. "మా దేశంలో నివసిస్తోన్న అఫ్గాన్ ప్రజలు వారి స్వదేశానికి వెళ్లిపోవాలి. వారికి ఇప్పుడు వారి సొంత ప్రభుత్వం ఉంది. మా వనరులు మా ప్రజల కోసం మాత్రమే. కొన్నేళ్లుగా మేం ఎన్నో త్యాగాలు చేసినప్పటికీ.. కాబుల్ నుంచి సానుకూల స్పందన రాలేదు" అని మంత్రి వాపోవడం గమనార్హం. ఇదిలాఉంటే.. శుక్రవారం రాత్రి అఫ్గాన్‌పై పాక్ వైమానిక దాడులు నిర్వహించింది. ఈ ఘటనలో 10 మంది మరణించినట్లు తెలుస్తోంది. వారిలో ముగ్గురు క్రికెటర్లు ఉన్నారని అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డ్ వెల్లడించింది. తాజా దాడులతో 48 గంటల కాల్పుల విరమణ ఒప్పందం వీగిపోయింది. ఇప్పుడు రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు ఏస్థాయికి చేరతాయోననే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇదిలాఉంటే.. అఫ్గాన్‌కు భారత్ సహకరిస్తోందంటూ పాక్ ఝం/లిపదేపదే చేస్తోన్న ప్రేలాపనలకు మన విదేశాంగ శాఖ గట్టి కౌంటర్ ఇచ్చింది. తన అంతర్గత వైఫల్యాలకు పొరుగు వారిని నిందించటం ఆ దేశానికున్న అలవాటని మండిపడింది.

# చిమ్మ చీకటిలో ఢిల్లీ..!



చీకటి.. ఢిల్లీ నగరానికి బాగా అలవాటైపోయింది. ఎన్ని చర్యలు చేపట్టినా ఢిల్లీలో 'చీకటి'ని తగ్గించలేకపోతున్నాయి ప్రభుత్వాలు. దీనికి కారణం గాలి కాలుష్య తీవ్రత అదుపులో లేకపోవడమే. దాంతో మరొకసారి ఢిల్లీని చిమ్మ చీకటి అల్లేసింది. దీపాల పండుగ దీపావళి రాకముందే దేశ రాజధాని ఢిల్లీని కాలుష్యం చుట్టుముట్టింది. గాలి నాణ్యత అత్యంత ప్రమాదకర స్థాయికి దిజారిపోవడంలో ప్రజలు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఢిల్లీ-జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్) వ్యాప్తంగా వాయు కాలుష్యం 'చాలా ప్రమాదకరం' కేటగిరీకి చేరింది. ఈ పరిస్థితి తీవ్రమైన అనారోగ్య సమస్యలకు దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాయు కాలుష్య నియంత్రణ మండలి తెలిపిన వివరాల ప్రకారం గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 301 నుంచి 400 మధ్య ఉన్నప్పుడు దానిని 'చాలా ప్రమాదకరం'గా పరిగణిస్తారు. ప్రస్తుతం ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ఏక్యూఐ 300 మార్కును దాటేసింది. ఘజియాబాద్‌లోని లోనిలో అత్యధికంగా 339గా నమోదయ్యింది. నోయిడా సెక్టార్ 125లో 358కి చేరింది. అలాగే ఆనంద్ విహార్ (335), వజీర్‌పూర్ (337) ప్రాంతాల్లో కూడా వాయు కాలుష్యం తీవ్ర స్థాయికి చేరింది.

ప్రమాదకర స్థాయికి చేరిన వాయు కాలుష్యాన్ని అదుపులోకి తెచ్చేందుకు అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (గ్రాప్) తొలి దశను అమలులోకి తెచ్చారు. ఈ దశలో నిర్మాణ, కూల్చివేతల పనులను నిలిపివేయాల్సి ఉంటుంది. అలాగే డీజిల్ జనరేటర్ల వాడకంపై నిషేధం లాంటి ఆంక్షలు విధించారు. కాలుష్యం మరింత పెరిగిన పక్షంలో రెండో దశ కింద అధికారులు మరిన్ని కఠినమైన చర్యలను చేపట్టనున్నారు. ఓజోన్, పీఎం10 రేణువుల సాంద్రత వాతావరణంలో పెరగడమే ఈ కాలుష్యానికి ప్రధాన కారణమని నిపుణులు తెలిపారు. గాలి వేగం తక్కువగా ఉండటానికి తోడు ఉష్ణోగ్రతల్లో మార్పుల కారణంగా కాలుష్య కారకాలు గాలిలోనే నిలిచిపోతున్నాయని వారు చెబుతున్నారు. కాలుష్యంతో నిండిన గాలిని పీల్చడం వల్ల చిన్నారులు, వృద్ధులతో పాటు శ్వాసకోశ, గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారు తీవ్రమైన అనారోగ్య సమస్యల బారిన పడతారని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలు వీలైనంత వరకు బయటకు వెళ్లకూడదని, ఒకవేళ తప్పని సరిగా వెళ్లాల్సి వస్తే మాస్కులు ధరించాలని అధికారులు సూచిస్తున్నారు. అలాగే ఇళ్లలో ఎయిర్ ప్యూరిఫైయర్లు వాడాలని చెబుతున్నారు.


## కొత్త ముసుగులో 'జంగల్‌రాజ్'



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిహార్‌లో ప్రచారం వేడెక్కుతోంది. ఈ క్రమంలోనే స్థానికంగా ఆర్జేడీ నేతృత్వంలోని ప్రతిపక్ష 'ఇండియా' కూటమిపై కేంద్ర మంత్రి అమిత్ షా విమర్శలు గుప్పించారు. కొత్త ముసుగు ధరించిన 'జంగల్‌రాజ్ (ఆటవిక రాజ్యం)'గా పేర్కొన్నారు. రాష్ట్రంలో మరోసారి ఎన్డీయే సర్కారు అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మాజీ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ స్థాపించిన జన్ సురాజ్ పార్టీ గురించి ఎన్నికల ఫలితాల అనంతరం మాట్లాడదామంటూ ఓ వార్తాసంస్థ కార్యక్రమంలో వ్యంగ్యంగా స్పందించారు. ఇన్నేళ్లు ప్రజాసమస్యలను పట్టించుకోని ఎన్డీయే సర్కారు.. ఎన్నికలకు ముందు అనేక ఉచితాలను ప్రకటించిందంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను అమిత్ షా ఖండించారు. "ప్రతిపక్షాలకు ఓటమి భయం పట్టుకుంది. కూటమికి ఎవరు నాయకత్వం వహిస్తారో.. ఎవరు ఎక్కడినుంచి పోటీ చేస్తారో వారికే తెలియదు" అని ఎద్దేవా చేశారు. మోదీ ప్రధాని అయినప్పటినుంచి బిహార్‌లో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. కిడ్నాప్‌లు, కులాల ఘర్షణలకు తెరపడిందని ఇక్కడి పౌరులే అంగీకరిస్తారన్నారు.

"గత పాలనలో బిహార్ ఓ గుంతలా మారింది. 20 ఏళ్లలో దీన్ని పూడ్చాం. ఇప్పుడు బలమైన పునాదులపై నిర్మాణాలు చేపడతాం. కొత్త ముసుగు ధరించి.. ఆటవిక రాజ్యాన్ని తిరిగి తీసుకురావాలని ఆశిస్తున్నవారిని ఓటర్లు నమ్మొద్దు. బిహార్‌లో పరిశ్రమల ఏర్పాటుకు సరిపడా భూములు లేకపోవచ్చు. కానీ.. నాణ్యమైన శ్రామిక శక్తి ఉంది. రాష్ట్రాన్ని 'ఏఐ' హబ్‌గా మార్చాలనుకుంటున్నాం" అని అమిత్ షా వ్యాఖ్యానించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా భాజపా 101 స్థానాల్లో పోటీ చేయనున్న విషయం తెలిసిందే. వచ్చే నెల 6, 11వ తేదీల్లో రెండు దశల్లో పోలింగ్, 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## పాక్‌లోని ప్రతి అంగుళం.. బ్రహ్మోస్ రేంజ్‌లోనే



**లక్నో:** పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం.. బ్రహ్మోస్ మిస్సైల్ రేంజ్‌లోనే ఉన్నట్లు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఇక ఆపరేషన్ సింధూర్ సమయంలో జరిగింది కేవలం ట్రైలర్ మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. లక్నోలోని సరోజిని నగర్‌లో ఉన్న బ్రహ్మోస్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించిన రాజ్‌నాథ్ అక్కడ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. భారతీయ సైనిక బలగాలకు బ్రహ్మోస్ ఓ పిల్లర్‌లా మారిందన్నారు. ఇది దేశ విశ్వాస సామర్థ్యాన్ని పెంచిందన్నారు. కలలను నిజం చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్‌లో తయారీ అయిన ఫస్ట్ బ్యాచ్ క్షిపణలకు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ పచ్చజెండా ఊపారు. ఈ కార్యక్రమంలో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్ నుంచి ఫస్ట్ బ్యాచ్ మిస్సైల్ సిస్టమ్ విజయవంతంగా తయారీ అయ్యినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను మే 11వ తేదీన ప్రారంభించారు. మిస్సైల్ ఇంటిగ్రేషన్, టెస్టింగ్, ఫైనల్ క్వాలిటీ చెకింగ్‌కు కావాల్సిన అన్ని ఆధునిక సదుపాయాలు ఉన్నాయి. విజయవంతంగా టెస్టింగ్ జరిగిన తర్వాత, ఆ మిస్సైళ్లను భారత సైనిక దళాలు మోహరించనున్నాయి. లక్నోలో జరిగిన కార్యక్రమానికి డిప్యూటీ సీఎం బ్రజేశ్ పాతక్, మంత్రినంద గోపాల్ గుప్తా నంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆర్‌ఎస్‌ఎస్ మార్చ్‌కు హాజరైన పంచాయతీ అధికారి సస్పెండ్



**న్యూఢిల్లీ:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)నిర్వహించిన మార్చ్‌లో పాల్గొన్న అధికారిపై సస్పెన్షన్ వేటు పడింది. కర్నాటకలోని రాయ్‌చూర్ జిల్లాలోగల సిర్వార్ తాలూకాలో ప్రభుత్వ అధికారిగా పనిచేస్తున్న కేపీ ప్రవీణ్ కుమార్‌ను గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ (ఆర్‌డీపీఆర్) విభాగం సస్పెండ్ చేసింది. ఆయన లింగ్‌సుగూర్‌లో జరిగిన ఆర్ఎస్ఎస్ శతాబ్ది రూట్ మార్చ్‌లో ఆ సంస్థ యూనిఫారం ధరించి పాల్గొన్నారు. ఫలితంగా ఆయన సస్పెన్షన్‌కు గురయ్యారు. ఐఏఎస్ అధికారిణి అరుంధతి చంద్రశేఖర్ జారీ చేసిన సస్పెన్షన్ ఉత్తర్వులో కేపీ ప్రవీణ్ కుమార్.. కర్ణాటక సివిల్ సర్వీసెస్ (ప్రవర్తన) నియమాలు, 2021లోని మూడవ నియమం ఉల్లంఘించారని పేర్కొన్నారు. ఈ నిబంధనల ప్రకారం ప్రభుత్వ అధికారులు రాజకీయ తటస్థత, క్రమశిక్షణ, తగిన ప్రవర్తనను కలిగివుండాలి. కుమార్‌పై డిపార్ట్‌మెంటల్ విచారణ జరిగే వరకు ఆయనకు జీవనాధార భత్యం అందిస్తారు. కర్ణాటక ప్రభుత్వం-ఆర్ఎస్ఎస్ మధ్య ఇటీవలి కాలంలో చోటుచేసుకున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ క్రమశిక్షణా చర్య తీసుకోవడం గమనార్హం. ప్రభుత్వ సంస్థలలో ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలను నిషేధించాలని,సంస్థతో సంబంధం ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఐటీ, ఆడీపీఆర్ మంత్రి ప్రియాంక్ ఖర్గే ఇటీవల ముఖ్యమంత్రిని కోరారు. కేపీ ప్రవీణ్ కుమార్‌పై సస్పెన్షన్ వేటువేయడాన్ని మంత్రి ఖర్గే సమర్థించారు. ఏ మతాన్నీ లక్ష్యంగా చేసుకోలేదని పేర్కొన్నారు. కాగా బీజేపీ ఈ సస్పెన్షన్‌ను ఖండించింది. ఇది రాజకీయ ప్రేరేపితమని, హిందూ సంస్థలపై కాంగ్రెస్ అసహనాన్ని కలిగి ఉందని ఆరోపించింది.

## పాక్- అఫ్గాన్ ఘర్షణలు.. వాటిని ఆపడం నాకు చాలా తేలిక: ట్రంప్

కాల్పుల విరమణ అనంతరం పాకిస్థాన్-అఫ్గానిస్థాన్ మధ్య ఘర్షణలు భగ్గుమన్నాయి. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. వాటి మధ్య సంఘర్షణలను ఆపడం తనకు తేలికన్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తో కలిసి ట్రంప్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పాక్- అఫ్గాన్ మధ్య నెలకొన్న ఘర్షణల గురించి ప్రస్తావించారు. అఫ్గాన్‌పై పాక్ దాడి చేసిందనే విషయం తనకు అర్థమైందన్నారు. ఈ సంఘర్షణను పరిష్కరించాల్సి వస్తే.. అది తనకు చాలా సులభమన్నారు. అదే సమయంలో తాను యూఎస్‌ను పాలించాలన్నారు. అయినప్పటికీ.. యుద్ధాలను ఆపడం అంటే తనకు చాలా ఇష్టం అని వ్యాఖ్యానించారు. ఎందుకంటే ప్రజల ప్రాణాలు కోల్పోకుండా ఆపడం తనకు నచ్చుతుందన్నారు. ఈసందర్భంగా తాను ఇప్పటికే లక్షల మంది ప్రాణాలు కాపాడానని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా తాను ఎనిమిది యుద్ధాలు కొనసాగకుండా ముగించానని ట్రంప్ ఉద్ఘాటించారు.

# బంద్ ప్రశాంతం

-మొదటిపేజీ తరువాయి

పూర్తిగా నిలిచిపోగా, వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు సైతం ఎక్కడికక్కడ ఆగిపోయాయి. బంద్‌లో భాగంగా బీసీ సంఘాలు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు తెల్లవారుజామున 4 గంటల నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ డిపోల ఎదుట బైఠాయించి నిరసనలకు దిగారు. దీంతో ఒక్క బస్సు కూడా డిపోల నుంచి బయటకు రాలేదు. రాజధాని హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్ సహా రాజేంద్రనగర్, దిల్‌సుఖ్‌నగర్, హయత్‌నగర్ వంటి ప్రధాన డిపోలన్నీ బస్సులు లేక నిర్మానుష్యంగా దర్శనమిచ్చాయి. జిల్లాలు, అంతర్రాష్ట్ర సర్వీసులు కూడా నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మహబూబ్‌నగర్‌లో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు బస్ డిపో ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం కారణంగానే బీసీలకు రిజర్వేషన్లు అమలు కాలేదని ఆరోపించారు. నల్లగొండ, ఖమ్మం, ఆదిలాబాద్, సిరిసిల్ల, మెదక్ సహా అన్ని జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి కనిపించింది. నిరసనకారులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ బంద్‌కు బీఆర్ఎస్‌తో పాటు ఇతర రాజకీయ పక్షాలు, వ్యాపార, వాణిజ్య వర్గాలు కూడా పూర్తి మద్దతు ప్రకటించాయి. దీంతో రాష్ట్రంలో దుకాణాలు, విద్యాసంస్థలు మూతపడ్డాయి. రవాణా సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వచ్చింది. మొత్తం మీద బంద్ విజయవంతం కావడంతో రాష్ట్రంలో జనజీవనం స్తంభించింది.



**బంద్ ప్రశాంతం : మంత్రి పొన్నం**

తెలంగాణ ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి రాష్ట్ర వ్యాప్తంగా కుల సర్వే నిర్వహించి శాసన సభ లో చట్టం చేసి గవర్నర్ దగ్గర ఆమోదం నుండి రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
మార్చి 30 నుండి గవర్నర్ దగ్గరకు వెళ్ళిన బిల్లులు ఇంత వరకు ఆమోదం పొందలేదు. గ్రామ పంచాయతీ ఎన్నికలు లేక రెండు సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం నిధులు రాక ఇబ్బందులు ఉంది.అన్ని రాజకీయ పార్టీల. మద్దతు బిల్లులు పాస్ చేసుకోవడం జరిగింది.నిర్ణయం తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం మౌనంగా ఉండడం,తదుపరి చర్యలు తీసుకపోవడం వల్ల అమలు జాప్యం జరుగుతుంది. న్యాయ స్థానాల్లో పోరాటాలు చేస్తాం.. హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేస్తాం. అన్ని రకాల పోరాటాలు జరిగే సందర్భంలో. తెలంగాణ బలహీన వర్గాలు జాయింట్ యాక్షన్ కమిటీ గా ఏర్పడి మాదిగ దండోరా ,మాల మహానాడు ,బీసీ సంఘాలు ఐక్య సమితిగా బంద్ కి పిలునిచ్చారు..వారికి అభినందనలు. బంద్ ప్రశాంతంగా జరుగుతుంది.రవాణా శాఖ మంత్రి గా అన్ని రాజకీయ పార్టీల విజ్ఞప్తి మేరకు బస్సులు కూడా బంద్ చేసుకోవడం జరిగిందని అన్నారు. ప్రజలకు అసౌకర్యం అయినప్పటికీ బంద్ ప్రభుత్వాల పై ప్రభావం పడడానికి ఉంటుంది. ముఖ్యంగా బండి సంజయ్,కిషన్ రెడ్డి లు ,బీజేపీ ఎంపిలంత తెలంగాణ బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు కేంద్రానికి చెప్పే ప్రయత్నాలు చేయండి. రిజర్వేషన్లు అమలు చేస్తున్న తొలి రాష్ట్రంగా బలహీన వర్గాలకు న్యాయం చేసిన రాష్ట్రంగా మీ నాయకత్వంలో ఇచ్చే ప్రయత్నం చేయండి. తెలంగాణ ప్రజల ముందు దోషిగా నిలబడే పరిస్థితి వస్తుంది. కేంద్రంలో బాధ్యత మీది..రాష్ట్రంలో మా బాధ్యత నిర్వహించాం. నిర్ణయం తీసుకోవాల్సిన కేంద్రం ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే నిర్ణయం తీసుకోవాలని అన్నారు.

# బాత్ రూమ్ లైట్‌లో కెమెరా.. అడ్డంగా చిక్కిన ఓనర్

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో షాపింగ్ మాల్స్ ట్రైల్ రూమ్‌లో సీసీ కెమెరాలు పెట్టి అడ్డంగా దొరికిపోయిన ఘటనలు అనేకం, ఆ తరువాత లేడిసీ హాస్టల్స్ , కాలేజి హాస్టల్స్ బాత్ రూమ్ లో సైతం సీసీ కెమెరాలు పెట్టి బుక్కైన సందర్భాలు అనేకం. అయితే తాజాగా హైదరాబాద్ లో అద్దె ఇంటి ఓనర్లు కొందరు బరితెగించి, ఏకంగా టెనెంట్స్ బాత్ రూమ్ లో సీసీ కెమెరాలు పెడుతున్నారు. తాజాగా మధురానగర్ పీఎస్ పరిధిలోని జవహార్ నగర్ లో వెలుగు చూసిన ఘటన హైదరాబాద్ నగరంలో పెను సంచలనంగా మారింది. జవహార్ నగర్ లోని అశో?క్ యాదవ్ అనే ఇంటి యజమాని తన ఇంట్లో అద్దెకు ఉంటున్నవారి బాత్ రూమ్ లో సీసీ కెమెరాలు అమర్చిన తీరు టెనెంట్స్ లో ఆందోళన కలిగిస్తోంది. జవహార్ నగర్‌లోని అశోక్ యాదవ్ అనే ఇంటి యజమాని తన ఇంట్లో అద్దెకు ఉంటున్న ఫ్యామిలీని టార్గెట్ చేశాడు. వారి ఇంట్లో ఎవరూ లేని సమయంలో వెళ్లి బాత్ రూమ్ లో సీసీ కెమెరా పెట్టాలని ఫిక్స్ అయ్యాడు. భార్య భర్తలిద్దరూ ఉదయం ఉద్యోగాలకు వెళ్లి, సాయంత్రం ఇంటికి రావడం గమనించాడు. ఈనెల 4వ తేదీన బాత్ రూమ్ లో హోల్డర్స్ మార్చాలి కొత్త హోల్డర్స్ వేయాలంటూ చెప్పి , ఇంటి తాళం తీసుకున్నాడు అశోక్. బాత్ రూమ్ లో లైట్ లోపల సీసీ కెమెరా అమర్చేందుకు ఎలక్ట్రీషియన్ చింటూ సహాయం తీసుకున్నాడు. హోల్డర్ మార్చి, బోల్డర్ లోపల సీసీ కె?మెరా అమర్చారు. సీసీ కెమెరా అమర్చడంతో స్క్రూలు పట్టకపోవడంతో , చుట్టూ టేప్ వేశారు. ఒక్క స్క్రూ మాత్రం బిగించి వదిలేశారు. అలా బాత్ రూమ్ లో ఉన్న బల్బుకు అమర్చిన సీసీ కె?మెరాను ఫోన్ కు అనుసంధానం చేసి, బాత్ రూమ్ లో మహిళ స్నానం చేసే సమయంలో వీడియోలు ఫోన్ లో చూసేవాడు. అలా ఫోన్ లో చూసిన వీడియోలను రికార్డ్ చేసేవాడు. ఇలా బాత్ రూమ్ లో సీసీ కెమెరా ద్వారా అద్దెకు ఉంటున్న వివాహిత వీడియోలను గుట్టుచప్పుడు కాకుండా రికార్ట్ చేసేవాడు ఇంటి యజమాని అశోక్ యాదవ్.ఈనెల 4వ తేదీ నుంచి బాత్ రూమ్ బల్బులో సీక్రెట్ గా అమర్చిన సీసీ కెమెరా ద్వారా వీడియోలను ఎలక్ట్రీషియన్ చింటూకు సైతం షేర్ చేసేవాడని సమాచారం. ఇలా గుట్టుచప్పుడు కాకుండా ఇంట్లో అద్దెకు ఉంటున్న వివాహిత వీడియోలను ఫోన్ చూస్తూ శునకానందం పొందేవాడు ఇంటి ఓనర్ అశోక్ యాదవ్. ఈనెల 13వ తేదీన బాత్ రూమ్ లో స్నానం చేస్తున్న సమయంలో సీసీ కెమెరా అమర్చిన బల్బు హోల్డర్ నుంచి లైట్ బ్లింక్ అవ్వడం గమనించిన టెనెంట్ ఫ్యామిలీ వెంటనే ఈ విషయాన్ని ఓనర్ కు చెప్పారు. ఇందులో సీసీ కెమెరా పెట్టినట్లు నాకు తెలియదు, ఎలక్ట్రీషియన్ చింటూను అడుగుతానిని చెప్పడంతో, అనుమానం వచ్చిన టెనెంట్ ఫ్యామిలీ షీటీమ్ ను ఆశ్రయించారు. షీటీమ్ రంగంలోకి దిగడంతో బాత్ రూమ్ కెమెరా బాగోతం వెలుగు చూసింది. ఇంటి ఓనర్ అశోక్ ను అదుపులోకి తీసుకున్న షీటీమ్ తమదైన స్టైల్ లో విచారిస్తున్నారు.కేసును మధురానగర్ పిఎస్ కు బదిలీ చేయడంతో ,కేసులో మరో నిందితుడు ఎలక్ట్రీషియన్ చింటూ కోసం ప్రత్యేక పోలీసు బృందాలు రంగంలోకి దిగి, మొత్తానికి పాత్రదారి చింటూని సైతం అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. బాత్ రూమ్ లో సీసీ కెమెరా ద్వారా రికార్డ్ చేసిన వీడియోలను ఏద్దైనా వెబ్ సైట్ లో అప్ లోడ్ చేస్తున్నారా, వివాహిత ప్రైవేటు వీడియోలను ఏం చే?సేవారు అనే విషయాలనను రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు మధురానగరక్ పోలీసులు. ఇలా ఇంటి ఓనర్ కదా అని నమ్మి ఇంటి తాళాలు ఇస్తే ,ఏకంగా బాత్ రూమ్ బల్బులో సీసీ కెమెరాలు పెట్టిన తీరు అద్దెకు ఉండే కుటుంబాల్లో ఆందోళన కలిగిస్తోంది.

# ఏడాది నుంచి జీతాల కోసం ఎదురు చూపులు

**ఖమ్మం :** దాదాపు ఏడాది నుంచి ప్రభుత్వం జీతాలు ఇవ్వకపోయినా గెస్ట్ లెక్చరర్లు అవేమి పట్టించుకోకుండా పాఠాలు చెబుతున్నారు. నేడు కాకపోతే, రేపైనా జీతం అందిస్తుందన్న ఉద్దేశంతో తమ బాధ్యతలను విస్మరించలేదు. తమను గెస్ట్ లెక్చరర్లుగా గుర్తించింది కాబట్టి జీతాలు విడుదల చేసే సమయంలో అన్యాయం చేయదని భావించారు. ఇప్పుడు అదే వారి కొంపముంచింది.జిల్లాలో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్ల జాబితాలో కొంతమంది పేర్లు లేకపోవడంతో అవాక్కవటం వారి వంతయింది. ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇలా జరిగిందా? లేక ప్రభుత్వం కొంతమంది గెస్ట్ లెక్చరర్లకు మాత్రమే అనుమతినిచ్చిందా? అనే ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి. సంబంధిత జిల్లా అధికారులు మాత్రం జీతాలు రాని గెస్ట్ లెక్చరర్లకు అన్యాయం జరగనివ్వబోమని, అందరికీ న్యాయం చేస్తామని చెబుతోంది. జిల్లావ్యాప్తంగా ఆయా జూనియర్ కళాశాలలో దాదాపు 34 మంది గెస్ట్ లెక్చరర్లు పనిచేస్తున్నారు. సంబంధిత శాఖ విడుదల చేసిన జీతాల జాబితాలో వీరందరి పేర్లు లేకపోవడం గమనార్హం! ఇలా ఎందుకు జరిగిందనే విషయం పై భిన్న రకమైన వాదనలు వినిపిస్తున్నాయి. జాబితా రూపొందించే క్రమంలో సీనియర్ గెస్ట్ లెక్చరర్లను తొలి జాబితాలో, జూనియర్ గెస్ట్ లెక్చరర్లను మలి జాబితాలో చేర్చిందని తెలుస్తోంది. అందుకే మొదట విడుదలైన జీతం జాబితాలో అందరి పేర్లు లేవని సంబంధిత అధికారులు చెబుతున్నట్లు సమాచారం.అధికారులు చెబుతున్న ప్రకారం జీతాలు అందుకున్న జాబితాలో సీనియర్ల పేర్లు ఉండాలి. కానీ జాబితా చూస్తే ఏడెనిమిది ఏళ్ల నుంచి బోధన చేస్తున్న వారి పేర్లు సైతం లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఇక కొత్తగా మొదలైన జూనియర్ కళాశాలలో బోధనకు నియమితులైన గెస్ట్ లెక్చరర్ల పేర్లను కూడా మలి జాబితాలో చేర్చామని, అందుకే ప్రస్తుత జాబితాలో వీరి పేర్లు లేవని చెబుతున్నట్లు తెలుస్తోంది. ఈ లెక్కన చూసుకున్నా, కొత్తగా ఏర్పడిన కళాశాలలో సైతం ఒకరి పేరు ఉండి మరొకరి పేరు లేకపోవడం విస్మయానికి గురిచేస్తుంది. మొత్తానికి అధికారుల నిర్లక్ష్యం వల్ల గెస్ట్ లెక్చరర్లు జీతాలు అందుకోకుండా నానా ఇబ్బందులు పడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా గత ఏడాది వరకు 1654 మంది గెస్ట్ లెక్చరర్లు పని చేసేవారు. ఆ తర్వాత ప్రభుత్వం 1256 జూనియర్ లెక్చరర్ పోస్టులను భర్తీ చేసింది. భర్తీ చేయగా మిగిలిన పోస్టులకు మాత్రమే గెస్ట్ లెక్చరర్లకు అనుమతిస్తామని నిర్ణయం తీసుకుంది. దీనివల్ల రాష్ట్ర వ్యాప్తంగా 398 మంది గెస్ట్ లెక్చరర్లు మాత్రమే ఈ ఏడాది మళ్లీ రెన్యువల్ చేసుకునేందుకు అవకాశం దక్కించుకున్నారు. అయితే ప్రభుత్వం భర్తీ చేసిన పోస్టుల్లో కొన్ని సెకండ్ వేకెన్సీ, క్లియర్ వేకెన్సీల్లో సర్దుబాటు అవటంతో రాష్ట్రవ్యాప్తంగా మరో 185 పోస్టులు పోస్టులకు ఖాళీ ఏర్పడింది. ఇక దీనికి తోడు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పడిన కొత్త కళాశాలకు కూడా లెక్చరర్ల అవసరం ఏర్పడింది. దీంతో ఆయా కళాశాలల్లో గెస్ట్ లెక్చరర్ల ద్వారానే బోధన చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇలా బోధన చేయాలంటే మరో వెయ్యి గెస్ట్ లెక్చరర్ పోస్టులకు అవకాశం ఇవ్వాలని సంబంధిత శాఖ కమిషనర్ ప్రభుత్వానికి తెలియజేశారు.అందుకు అంగీకరించని ప్రభుత్వం 398 మంది తోడు మరో 494 మంది గెస్ట్ లెక్చరర్లకు మాత్రమే అనుమతిని ఇచ్చింది. ఇందుకు ఇంటర్మీడియట్ శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు అంగీకారం తెలిపారు. జిల్లాలో ఉన్న గెస్ట్ లెక్చరర్లను 398 మందికి సంబంధించిన జాబితాలో, అలాగే 494 మందికి సంబంధించిన జాబితాలో చేరుస్తూ తమకు పంపించాలని సంబంధిత శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు జిల్లా అధికారులను ఆదేశించింది. ఇందుకు అనుగుణంగా జిల్లా అధికారులు జాబితా పంపించారు. అంతకుముందు జిల్లాలో పనిచేసిన 70 మందికి గాను 34 మంది గెస్ట్ లెక్చరర్లు మాత్రమే అవకాశం దక్కించుకున్నారు. వీరే పాత, కొత్త కళాశాలల్లో సర్దుబాటు అయ్యారు. ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభంలో జాబితాను పంపే క్రమంలో సంబంధిత శాఖ జిల్లా అధికారులు ఎవరిని ఏ జాబితాలో చేర్చిందో తేలటం లేదు. దీనివల్ల పాత కళాశాలలో పనిచేసే వారు, కొత్త కళాశాలలో పనిచేసే వారు, జూనియర్లు, సీనియర్లు అనే తేడా లేకుండా జీతాలు అందుకునే వారి జాబితా గందరగోళంగా తయారయింది. దీంతో కొంతమంది జీతాలు అందుకోకుండా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై సంబంధిత శాఖ జిల్లా అధికారిని సంప్రదించేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం సాధారణంగా రెండు మూడు నెలలకు ఓసారి జీతాలను అందిస్తుంది. అలాగే గెస్ట్ లెక్చరర్లకు కూడా అందిస్తూ ఉండి ఉంటే, ప్రస్తుతం విడుదల చేసిన జీతం జాబితాలో తమ పేరు లేకపోయినా వీరంతా పెద్దగా అసహనానికి గురి అయ్యేవారు కాదు. గెస్ట్ లెక్చరర్లు దాదాపు పది నెలలుగా జీతాలు అందుకోవటం లేదు. వీరంతా జీతం ఎపుడు వస్తుందా? తమ ఇబ్బందులు, అప్పులు ఎపుడు తీరుతాయా? అని ఆశగా ఎదురుచూస్తున్నారు.ఇలాంటి సమయంలో అసలు జాబితాలో తమ పేరే లేదని తెలిసి తీవ్ర ఆగ్రహానికి గురవుతున్నారు. కొంతమందికి ఇచ్చి తమకు ఎందుకు ఇవ్వటం లేదని, అసలు జాబితాను తప్పులతడకగా ఎందుకు రూపొందించారని? ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం అవకాశం కోల్పోయిన లెక్చరర్ల కోసం మరో జాబితాను తయారు చేస్తామని, తమ శాఖ కమిషనర్ కు వెంటనే పంపిస్తామని సంబంధిత జిల్లా అధికారులు చెబుతున్నారు.గతంలో పంపించిన జాబితాలోని వారికే ఇంకా జీతాలు అందలేదని, ఇక ఇప్పుడు తమ పేర్లను జత చేసి, జాబితాను రాష్ట్రస్థాయి అధికారులకు పంపిస్తే వారి నుంచి ఆమోదం లభించేది ఎన్నడో, తమకు జీతాలు అందేది ఎపుడోనని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గెస్ట్ లెక్చరర్ల జీవితానికి ఉద్యోగ భద్రత ఉండదని, దీనికి తోడు అధికారులు, ప్రభుత్వ తీరు వల్ల తాము జీతానికి కూడా నోచుకుని పరిస్థితి ఏర్పడిందని వీరంతా అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా సరైన చర్యలు తీసుకొని తమ పేర్లను జాబితాలో చేర్చాలని, తమకు జీతాలు సక్రమంగా అందించాలని పేర్లు గల్లంతయిన గెస్ట్ లెక్చరర్లు కోరుతున్నారుహిస్టరీ లెక్చరర్ గా నాకు దాదాపు 9 ఏళ్ల అనుభవం ఉంది. ప్రస్తుతం కూసుమంచి జూనియర్ కళాశాలలో బోధన చేస్తున్నాను. నేను పనిచేసిన ప్రతిచోట పూర్తి నిబద్ధతను చూపిస్తూ 100% ఫలితాలను రాబడుతున్నాను. జీతం లేని వేసవి రెండు నెలలు కూడా కళాశాల తరఫున ప్రచారం చేస్తూ కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు దోహద పడుతున్నాను. ఇక తొమ్మిది నెలల నుంచి జీతం కూడా అందుకోవటం లేదు. ప్రస్తుతం జీతం అందుకునే జాబితాలో నా పేరు లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ప్రభుత్వం మాలాంటి వారికి న్యాయం జరిగేలా చూసి వెంటనే జీతాలు అందించాలి. విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే ముందు సంబంధిత అధికారుల ఆమోదంతోనే బోధన చేసేందుకు రెన్యువల్ చేయించుకున్నాను. ఇప్పుడు జాబితాలో మా పేరు లేదంటే తప్పు ఎక్కడ జరిగిందోననే అనుమానాల వ్యక్తం అవుతున్నాయి. ఖాళీగా ఉండి నిరుద్యోగులుగా అనిపించుకోవడం కంటే, ఇలా ఉద్యోగం చేసుకుంటూ మా కాళ్ళ మీద మేము నిలబడుతున్నామని భావనలో ఉన్నాం. సంబంధిత శాఖ విడుదల చేసిన జాబితాలో మా పేరు లేకుండా ఉండటం చూస్తే మేము ఉద్యోగులమో, నిరుద్యోగులమో అర్థంకాని పరిస్థితి. మా లాంటివారికి అన్యాయం చేయడం ప్రభుత్వానికి తగదు. జరిగిన పొరపాటున సరిచేసి మాకు వెంటనే జీతాలు అందేలా చూడాలి.

## రేవంత్ రెడ్డి అసహనం

-మొదటిపేజీ తరువాయి

రెండేండ్లు పూర్తయినప్పటికీ కొందరు అధికారుల పనితీరులో మార్పు లేదు.ఇప్పటికైనా అలసత్వం వీడండి.
ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా, కొందరు అధికారుల పనితీరులో మార్పు రావడంలేదంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. పథకాలు, అభివృద్ధి పనుల అమలులో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో కార్యదర్శులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.
అధికారులు అలసత్వం వీడి అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావొద్దని హితవు పలికారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తేనే పనులు వేగవంతమవుతాయని ఆయన అన్నారు. ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని దిశానిర్దేశం చేశారు. ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుని, పనుల పురోగతిని సమీక్షించాలని సూచించారు. కీలకమైన ఫైళ్లు, పనులు ఎక్కడా నిలిచిపోకూడదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్లు, నిధులు రాబట్టేందుకు వెంటనే కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. ఇక నుంచి అధికారులు ప్రతి వారం నివేదిక సమర్పించాలని ఆయన ఆదేశించారు.
కార్యక్రమాలకు ముందుగా ప్రాధాన్యమివ్వాలి. అన్ని విభాగాల కార్యదర్శుల నుంచి ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని, పనుల పురోగతిని సీఎస్ సమీక్షించాలి. ప్రభుత్వం తరపున తీసుకోవాల్సిన చర్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలి. ఎక్కడ కూడా ఫైలు ఆగిపోవడానికి, పనులు ఆగిపోవడానికి వీల్లేదు. కేంద్రం నుంచి రావాల్సిన గ్రాంట్లు, కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రావాల్సిన నిధులను రాబట్టుకునే కార్యాచరణను వెంటనే చేపట్టఘి. ఏయే పథకాల్లో రాష్ట్ర వాటా చెల్లిస్తే, కేంద్రం నుంచి నిధులు రావాల్సి ఉందో, వాటికి ముందుగా ప్రాధాన్యమివ్వండి. ఇకపై సీఎస్ తో పాటు సీఎంవో అధికారులు తమ పరిధిలోని విభాగాలపై ప్రతి వారం తనకు నివేదికలు అందించాలి. నేనే స్వయంగా వాటిపై సమీక్ష నిర్వహిస్తా' అని సీఎం తెలిపారు.

## సింగరేణి ఉద్యోగులందరికీ దీపావళి బోనస్

-మొదటిపేజీ తరువాయి

ఉన్న సింగరేణి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయూత అందిస్తోందని పేర్కొన్నారు. దీపావళి బోనస్గా 400 కోట్ల రూపాయలను చెల్లించనున్నట్లు, ఒక్కో కార్మికుడికి గరిష్టంగా రూ.1.03 లక్షలు చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. మొత్తమ్మీద 39,500 మంది కార్మికులకు ప్రయోజనం చేకూరనుంది. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి ఆదేశాల మేరకు శనివారంకార్మికులకు దీపావళి బోనస్ చెల్లించనున్నట్లు సంస్థ సిఎండి ఎన్.బలరామ్ పేర్కొన్నారు. సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్ ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి లకు కార్మికుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. సింగరేణి నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాల సాధనకు మరింత అంకితభవంతో పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులకు తన దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ బోనస్ సొమ్మును కుటుంబ అవసరాలకు సద్వినియోగం చేయాలని లేదా ప్రభుత్వ పొదుపు సంస్థల్లో పొదుపు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ దీపావళి బోనస్ కేవలం కార్మికులకు మాత్రమే వర్తిస్తుంది. అధికారులకు వర్తించదు భూగర్భంలో 190 మస్టర్లు, ఓపెన్ కాస్ట్ గనులు మరియు సర్ఫేస్ లో 240 మస్టర్లు పూర్తి చేసిన వారికి రూ 1.03 లక్షల పూర్తి బోనస్ అందుతుంది. అంతకంటే తక్కువ దినాలు పని చేసిన వారికి నిష్పత్తి ప్రకారం బోనస్ ను చెల్లిస్తారు. గత ఆర్థిక సంవత్సరంలో 30 మస్టర్లు పూర్తి చేసిన వారు ఈ బోనస్ను పొందడానికి అర్హులని తెలిపారు.

## ఆ బిల్లుపై కేంద్రం మనసు పెడితేనే బీసీలకు న్యాయం

-మొదటిపేజీ తరువాయి

జూపల్లి కృష్ణారావు తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పంపిన రిజర్వేషన్ల బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉందని, కేంద్రం చొరవ తీసుకుంటేనే బీసీలకు న్యాయం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. బీసీ ఐక్య వేదిక పిలుపు మేరకు ఆమనగల్లు పట్టణంలో జరిగిన బంద్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే నారాయణరెడ్డి హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో బీసీ రిజర్వేషన్ల కోసం మరో ఉద్యమం జరగాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. "రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు మా ముఖ్యమంత్రి దేశంలోనే ఆదర్శంగా కులగణన చేపట్టారు. ఆ నివేదిక ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో ఇచ్చి గవర్నర్‌కు పంపాము. అయితే ఈ ఫైల్ రాష్ట్రపతి వద్ద నిలిచిపోయింది. ఈ విషయాన్ని ప్రతిపక్షాలు గమనించాలి. బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని జూపల్లి వివరించారు. తరతరాలుగా విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలు వెనుకబడిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ, బీసీ ఐక్య జేఏసీ చేపట్టిన బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక నాయకులు శివలింగం, అల్లాజీ, బాలకృష్ణయ్య, కేశవులు, వెంకటేశ్, అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల దరఖాస్తులకు భారీ స్పందన

-మొదటిపేజీ తరువాయి

నిర్ణయించారు. రాష్ట్రంలో 2620 మద్యం దుకాణాలు ఉన్నాయి. ఈ నెల 23న మద్యం దుకాణాలకు ఎక్సైజ్ శాఖ డ్రా నిర్వహించనున్నారు. గౌడ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు ఎక్సైజ్ శాఖ రిజర్వేషన్లు కల్పించింది. యూపీ, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల నుంచి వచ్చి కూడా మద్యం దరఖాస్తులు చేసుకున్నారు. దరఖాస్తుల ద్వారా మూడు వేల కోట్ల పైగా ఆదాయం వస్తుందని ఎక్సైజ్ శాఖ భావిస్తోంది. ఏపీకి చెందిన మహిళ 150 మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకుంది. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 67 వేల దరఖాస్తులను ఎక్సైజ్ శాఖ అధికారులు స్వీకరించారు.

# మాటల మంటలు

**కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల మధ్య సోషల్ మీడియా వేదికగా మాటల యుద్ధం సాగుతోంది. రసమయి బూతు పురాణంతో కూడిన అసహ్య ఆడియో లీక్ గురువారం కలకలం రేపగా తాజాగా శుక్రవారం ఎమ్మె ల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడిన ఆడియో ఒకటి రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది.'మీడియా ప్రతినిధులు అంటే గౌరవంగా ఉండాలి.. మీరు వాడు ఏ ది చెబితే అది రాస్తారా? మీరేమైనా పోస్ట్‌మన్ ఉద్యోగం చేస్తున్నారా? అంటూ ఆడియోలో ఎమ్మెల్యే ఘాటుగా ప్రశ్నించారు. ప్రస్తుతం ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల వాయిస్‌తో ఉన్న ఈ రెండు ఆడియోలు సోషల్ మీడియా వేదికగా కలకలం రేపుతున్నాయి.రసమయి ఏకంగా కవ్వంపల్లిపైనే కాకుం డా కుటుంబ సభ్యులపై కూడా అసభ్యపదజాలంతో విరుచుకుపడటం కాంగ్రెస్ వర్గీ యుల ఆగ్రహానికి కారణమైంది. ఈ క్రమంలోనే మానకొండూర్ నియోజకవర్గం తి మ్మాపూర్ పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నేతలు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై తీవ్రంగా స్పందించిన కవ్వంపల్లి అనుచరులు కరీంనగర్ సీపీ తో పాటు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండల పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంతోపాటు మానకొండూర్, శంకరపట్నం, తిమ్మాపూర్, గన్నేరువరం, ఇల్లంతకుంట, బెజ్జంకి మండ ల కేంద్రాల్లో రసమయి బాలకిషన్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు నిర్వహించి ఆయన దిష్టిబొమ్మలను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. అలాగే బెజ్జంకి మండలం గుండారంలోగల రసమయి బాలకిషన్ ఫాంహౌజ్ ముట్టడికి కాంగ్రెస్ నాయకులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. రెండు గంట లపాటు ఇక్కడ ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి.

# ఆదమరిస్తే...తప్పదు ముప్పు

**సమీపిస్తున్న దీపావళి..**
**అనధికారికంగా బాణసంచా నిల్వలు..**
**అనుమతులు లేకుండా ఇండ్ల మధ్యే పేలుడు పదార్థాలు..**
**కోట్లలో బిజినెస్,జీరో భద్రతా చర్యలు..**
**అధికారుల నిర్లక్ష్యం..**
**ప్రజల ప్రాణాలకు ప్రమాదం..**
**పండుగల జోష్ భద్రతా నిబంధనల తాకట్టు..**



బాణసంచా నిల్వలు





దీపావళి సమీపిస్తుండటంతో బాణసంచ వ్యాపారం చేగుంట మండలంలో జోరుగా సాగుతోంది.అయితే పండుగ సంబరాల కంటే ప్రమాదాలు జరుగుతాయేమోనని భయపెడుతున్నాయి. అధికారిక అనుమతులు లేకుండా ఇండ్ల మధ్యే పేలుడు పదార్థాలను నిల్వ చేస్తూ వ్యాపారులు లాభాల కోసం సాధారణ ప్రజల ప్రాణాలను సైతం ఫణంగా పెడుతున్నారు.నిబంధనలు కఠినంగా ఉన్నప్పటికీ వాటిని పట్టించుకునే వారు లేరు. రెవెన్యూ పోలీసు,అగ్నిమాపక,అధికారుల అనుమతులు లేకుండానే బాణసంచా అక్రమ నిల్వలు పెరిగిపోతున్నాయి.ఇది ఇలాగే కొనసాగితే తమిళనాడు తరహా ప్రమాదాలు సంభవించి ప్రాణాలు గాలిలో కలిసి పోయే ప్రమాదం పొంచి ఉంది.

**చేగుంట,అక్టోబర్18(సూర్యరేఖ)** దీపావళి సమీపిస్తుండటంతో బాణసంచా వ్యాపారం చేగుంట మండలంలో జోరుగా సాగుతోంది. పండుగ సంబరాల కంటే ప్రమాదాలు ఎప్పుడు ఎక్కడ జరుగుతాయోనని భయపెడుతున్నాయి. అధికారిక అనుమతులు లేకుండా ఇండ్ల మధ్యే టన్నుల కొద్దీ పేలుడు పదార్థాలను నిల్వ చేస్తూ వ్యాపారులు లాభాల కోసం సాధారణ ప్రజల ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారు. నిబంధనలు కఠినంగా ఉన్నప్పటికీ,వాటిని పట్టించుకునే వారు లేరు. రెవెన్యూ,పోలీసు, అగ్నిమాపక,మండల అధికారుల అనుమతులు లేకుండానే బాణసంచా అక్రమ నిల్వలు పెరిగిపోతున్నాయి.

**పేలుడు పదార్థాలతో జోరు వ్యాపారం..**

బాణసంచా నిల్వ చేసేందుకు ప్రత్యేక లైసెన్స్,ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ తప్పనిసరి..పేలుడు పదార్థాలు నిల్వ చేసే ప్రదేశాలు జనావాసాల నుండి దూరంగా ఉండాలి. కానీ ఈ నియమాలు కేవలం పేపర్ పైనే మిగిలిపోయాయి.చేగుంట మండలంలో ఇళ్ల మధ్య, కాలనీల మధ్య జరుగుతున్నాయి. కొంతమంది కిరాణ దుకాణాలు అనుమతులు లేకుండా అక్రమంగా విక్రయాలు చేస్తున్నారు.

**ఇండ్ల మధ్య బాణసంచ నిల్వలతో ప్రాణాలకు ప్రమాదం..**

ఇళ్లలోనే బాణసంచ నిల్వ చేయడం వల్ల ఏ చిన్న అగ్ని ప్రమాదం జరిగినా విపత్తే..గాలి వేడెక్కినా, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగినా,అగ్ని ప్రమాదం సంభవించే అవకాశం ఉంది.ఇళ్లలో,బజార్లలో నిల్వ చేసిన బాణసంచా ఇళ్లు ప్రజలకు బాంబు గోదాముల్లా మారాయి.దీపావళి సీజన్లలో బాణసంచా వ్యాపారం లక్షల రూపాయల టర్నోవర్ సాధిస్తుంది.పక్క రాష్ట్రలైన తమిళనాడులోని శివకాశి, గోదావరి,కడపలోని జమ్మలమడుగు, అనంతపురం,కేరళ తదితర ప్రాంతాల నుండి తక్కువ ధరకు తెప్పించి,స్థానిక మార్కెట్లో ఐదు నుంచి ఆరు రెట్లు పెంచి విక్రయిస్తున్నారు.తర్వాత 20 నుంచి 40 శాతం వరకు'డిస్కౌంట్' ఇస్తున్నట్లు చూపిస్తూ అమ్మకాలు కొనసాగిస్తున్నారు.ఇది ప్రజలకు చౌకగా అనిపించినా,అసలు లాభం వ్యాపారులకే.ప్రమాదం జరిగితే మాత్రం మూల్యం చెల్లించేది నిర్లక్ష్యపడ్డ ప్రజలే.

**అనుమతులు లేకుండా నిల్వ చేయడం చట్ట విరుద్ధం..**

పండగ ఆనందం పేరుతో పేలుడు పదార్థాలను అనుమతులు లేకుండా నిల్వ చేయడం, విక్రయించడం చట్టవిరుద్ధమని అధికారులు హెచ్చరిస్తున్నారు. పేలుడు పదార్థాల చట్టం – 1884, 2008 ప్రకారం బాణసంచా నిల్వ విక్రయం,తయారీకి సంబంధించి కఠిన నిబంధనలు అమల్లో ఉన్నాయి. సంబంధిత శాఖల నుంచి మాత్రమే సరైన అనుమతులు పొందిన తర్వాతే ఈ కార్యకలాపాలు చేపట్టాల్సి ఉంది.లైసెన్స్ లేకుండా బాణసంచా నిల్వ చేయడం లేదా విక్రయించడం నేరమని నిబంధనల ఉల్లంఘనలపై చట్టపరమైన చర్యలు తప్పవు.

**లైసెన్స్ ల రకాలు ఇలా..**

దీపావళి వంటి పండుగతో పాటు ఇతర పండుగలు, పెళ్లిళ్లు సంబరాలు,ర్యాలీలు,పుట్టిన రోజు తదితర సమయంలో తాత్కాలికంగా బాణసంచా విక్రయించాలనుకునే వ్యాపారులు లైసెన్స్ పొందాలి. నిర్దిష్ట కాలపరిమితి వరకు మాత్రమే ఈ లైసెన్స్ చెల్లుబాటవుతుంది.ఇక శాశ్వత లైసెన్స్ పొందాలంటే దీర్ఘకాలికంగా బాణసంచా నిల్వ చేసి విక్రయించాలనుకునే వ్యాపారులు లైసెన్స్ తీసుకోవాలి.శాశ్వత లైసెన్స్ లు అగ్నిమాపక భద్రత ప్రమాణాలు,భౌగోళిక దూరాలు వంటి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి.ఇక ఇదే తయారీకి సంబందించిన లైసెన్స్ సంబందించి బాణసంచా లేదా పేలుడు పదార్థాలను తయారు చేయాలంటే ప్రత్యేక తయారీ లైసెన్స్ అవసరం.ఇది కేంద్ర స్థాయిలో మాత్రమే జారీ చేస్తారు.

**ప్రమాదం జరగకముందే స్పందించండి..**

జనావాసాల్లో నిల్వ చేసిన బాణసంచా ఎప్పుడైనా పేలవచ్చనే భయాందోళన ప్రజల్లో నెలకొంది. ప్రమాదం జరిగాక బాధపడకంటే ప్రమాదం జరగకముందే మీ ఇళ్ల పక్కన ఎలాంటి అనుమతులు లేకుండా విక్రయిస్తున్న బాణసంచా విషయంలో 100 నంబర్ కు డయల్ చేయాలని పోలీసులు తెలిపారు.

# పాలస్తీనా నెల్సన్ మండేలా బర్ఘ్కోటీ

గత రెండేళ్లుగా ఇజ్రాయెల్ వరుస దాడులతో రక్తసిక్తమౌతున్న పాలస్తీనాలో ఇక మిగిలేది మరుభూమే అనుకుంటున్న తరుణంలో కాల్పుల విరమణ ప్రపంచానికి కొంత ఊరట నిచ్చింది. ఇదేమి ద్వైపాక్షిక ఒప్పందం కాదు, పాలస్తీనా పెడ రెక్కలు విరిచి పట్టుకొని ఒప్పుకోక తప్పదని వేలిముద్రలు తీసుకున్నదే. ట్రంప్ శాంతి సూత్రాల్లో ఉన్నదంతా ఇజ్రాయెల్ పక్షపాతమే. ఈ మాత్రానికే పాలస్తీనాలోని అరబ్బులు హర్షాతిరేకాలు ప్రదర్శిస్తున్నారంటే వారు అనుభవించిన దుర్భర పీడనను ఊహించవచ్చు.ఇరువైపులా బందీల, ఖైదీల అప్పగింతలో భాగంగా ఇజ్రాయెల్ జైళ్లలో మగ్గుతున్న పాలస్తీనా పౌరుల్లో సుమారు 2 వేల మంది ఖైదీలు ఇళ్లకు చేరుకుంటున్నారు. వారిలో మార్వాన్ బర్ఘ్కోటీ ఉంటారని పాలస్తీనీయులు ఆశగా ఎదురు చూశారు. అయితే వారి ఆశ అడియాసే అయింది. తమ వారి విడుదల కోరుతూ హమాస్ ఇచ్చిన రాజకీయ, యుద్ధ ఖైదీల జాబితాలో బర్ఘ్కోటీ పేరు మొద టిది. అయితే ఆయన్ని జైలు నుంచి బయటకు పంపడానికి నెతన్యాహూ ప్రభుత్వం ఒప్పుకోలేదు. ఆయన మా కోర్టులో అయిదు మరణశిక్షలు పడిన నేరస్తుడు, వదిలే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ చెప్పింది. పాలస్తీనా పౌరులు మాత్రం ఆయన్ని తమ దేశపు నెల్సన్ మండేలా అని చెప్పుకుంటారు. పాలస్తీనా ప్రజలు మార్వాన్ బర్ఘ్కోటీని కాబోయే దేశాధ్యక్షుడిగా గుర్తిస్తున్నారు. 1996లో జరిగిన ఎన్నికల్లో పాలస్తీనా నేషనల్ అథారిటీ నుండి రమల్లా జిల్లాకు లెజి స్లేచర్ కౌన్సిల్గా ఆయన ఎన్నుకోబడ్డారు. యుద్ధాల కారణంగా అక్కడ ఎన్నికలు వరుసగా వాయిదా పడుతున్నాయి. పాలస్తీనా అధ్యక్షుడిగా కొనసాగుతున్న మహ్మద్ అబ్బాస్ వయోధికుడు. ఆయన వారసుడు ఎవరు అని వివిధ సంస్థలు జరిపిన ఒపీనియన్ పోల్స్లో బర్ఘ్కోటీ పేరు అగ్రస్థానంలో ఉంటోంది. అలాంటి వ్యక్తిని 2002లో ఇజ్రాయెల్ అరెస్టు చేసి జైల్లో వేసింది. అయిదుగురు ఇజ్రాయిలీలు చనిపోయిన దాడికి బర్ఘ్కోటీ బాధ్యుడని ఆయనపై 26 నేరారోపణలు చేసింది. ఆ నేరాలతో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన వాదించినా ఇజ్రాయెల్ కోర్టు వినకుండా 2004లో ఆయనకు అయిదు జీవిత ఖైదీలతో పాటు 40 ఏళ్ల జైలు శిక్ష విధించింది. ఆయనపై సరియైన విచారణ జరగలేదని, సాక్ష్యాలు కూడా సరిపోవని అంతర్జా తీయ పార్లమెంటరీ ప్రజాస్వామ్య పరిరక్షణ సంస్థ అయిన ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ తమ నివేదికలో తెలిపింది. ఇజ్రాయెల్ కోర్టులు దానిని పట్టించుకోలేదు. ఆనాటి నుండి బర్ఘ్కోటీ జైల్లో ఉంటూ కఠిన కారాగార శిక్ష అనుభవిస్తున్నారు.

తమ దేశ సమస్యల పరిష్కారానికి బర్ఘ్కోటీ పాత్ర అవసరమని హమాస్ కూడా భావిస్తుంది. ఆయన రూపొందించిన రెండు రాజ్యాల మధ్య రాజకీయ ఒప్పంద పత్రాన్ని హమాస్ మద్దతు పలికింది. అందుకే ఆయన విడుదల కావాలని ప్రతిసారి ప్రయత్నిస్తోంది. 2011లో ఇజ్రాయెల్ సైనిక అధికారి గిలాద్ షాలిత్ విడుదల సందర్భంగా బర్ఘ్కోటీని అప్పగించమని హమాస్ కోరింది. అప్పుడు కూడా ఇజ్రాయెల్ ప్రభుత్వం ఒప్పుకోలేదు. బర్ఘ్కోటీ బయటికి వస్తే పాలస్తీనాలో ప్రజల ఐక్యత పెరిగి తమ ఆధిక్యత కోల్పోతామని ఇజ్రాయెల్ భయపడుతోంది. ఆయనను విడుదల చేసి పాలస్తీనాకు పంపకుండా ప్రవాసానికి వెళ్లేలా అనుమతి ఇచ్చినా చాలని వివిధ సంస్థలు కోరుతున్నాయి. హమాస్ కూడా అందుకు సిద్ధమే. ఆయన స్వదేశంలో కాకుండా ఏదో దేశంలో శరణార్థిగా జీవితం గడిపేందుకు కూడా ఇజ్రాయెల్ ఒప్పుకోవడం లేదు. ఆయన ఎక్కడున్నా ప్రజలను ప్రభావితం చేయగలడని అది నమ్ముతోంది. ఇజ్రాయెల్ ప్రభుత్వం ఆయన్ని జైలులోనే చంపేయాలని మానసికంగా, శారీరకంగా ఎన్నో హింసలకు గురిచేస్తున్నారు. తీవ్రంగా కొట్టి నగ్నంగా ఇతర ఖైదీల ముందు ఈడ్చుకుపోతున్న దృశ్యాలు చూసిన వారు ఉన్నారు. మొలలు దించిన కుర్చీపై గంటల తరబడి కూర్చోబెట్టారు. గవర్నర్ ముందు మోకాళ్లపై కూర్చోనందుకు భుజంపై ఒత్తిడి చేయడంతో ఎముక పక్కకు జరిగింది.

## సంపాదకీయం

# ఏకపక్షంగా వ్యవహరిస్తున్న ఈసి

బీహార్లో భారత ఎన్నికల సంఘం(ఈ.సి.ఐ) ప్రారంభించిన ప్రత్యేక సమగ్ర పరిశీలన (సర్)ను సందర్భాన్ని బట్టి చూస్తే విపత్కర ప్రభావాలు చూపబోతుందని చెప్పడం దిగ్భ్రాంతి కలిగించవచ్చు.అయితే ఇప్పుడు ఆ ప్రభావాలేమిటో బహిర్గతమవుతున్న పరిస్థితి. జూన్25న ఈ ప్రక్రియను ప్రారంభించి కొద్దిరోజుల్లోనే దాని అసలు లక్ష్యం ఓటర్ల జాబితాల ప్రక్షాళనను మించి ఇంకా చాలా వుండబోతోందని స్పష్టమైంది. ఆ కసరత్తులో మూడు ప్రత్యేక లక్షణాలు కొట్టొచ్చినట్టు కనిపించాయి. మొదటిది ఈ ప్రక్రియలో అతను లేక ఆమె ఓటర్ల జాబితాలో తన పేరు వుంచాలంటే పౌరులు నిరూపణకు తమ ఆధారాలను తామే సమకూర్చుకునే బాధ్యత తీసుకోవాలి. గతంలోనైతే ఓటర్ల జాబితాల పున:పరిశీలన బాధ్యత ఇ.సి.ఐ నియమించిన ఎన్యూమరేటర్లు నిర్వహించేవారు. కానీ ప్రస్తుత సందర్భంలోనైతే ఇప్పుడున్న లేక కాబోతున్న ఓటర్లు ఒక ఫారం సమర్పించడమే గాక ఇ.సి.ఐ నిర్దేశించిన పదకొండు పత్రాల్లో ఏదో ఓకటి చూపిం చాల్సి వుంటుంది. అధికార పత్రాల అందుబాటు స్థాయి చాలా తక్కువలోనే వుండే నేపథ్యంలో ఈ ప్రక్రియ పున:పరిశీలనకు గాక తొలగింపునకూ, తీసివేతకూ ఉద్దేశించబడిందని తేలిపోయింది. రాజ్యాంగం, తర్వాత వరుసగా అనేక సుప్రీంకోర్టు తీర్పులు గుర్తించిన సార్వత్రిక ఓటు హక్కు అనే సూత్రానికి తిలోదకాలు ఇస్తున్నట్టు అర్థమైంది. రండవ ప్రశ్న ఈ.సి.ఐ ఓటరు పౌరసత్వాన్ని నిర్ధారించే హక్కు బలవంతాన లాక్కుంటున్నదా? రాజ్యాంగం 326వ అధికరణం ప్రకారం ఓటరు హక్కుకు సంబంధించి పౌరసత్వంపై యథాలాపంగా చేసిన ప్రస్తావన ఆధారంగా ఈ వాదన తీసుకురాబడింది. పౌరసత్వం వుండాలనే ముందస్తు షరతుకు మినహాయింపు లేదు గానీ దాన్ని నిర్ధారించే బాధ్యత మాత్రం ఈ.సి.ఐది కాదు. ఈ విషయంలో హోం మంత్రిత్వ శాఖకు బాధ్యత అప్పగించబడింది. ఏమైనా 'సర్' తతంగం ఈ అవసరాన్ని తేలిగ్గా ఏకపక్షంగా తోసిపారేసింది. ఇక చివరగా కాలవ్యవధి. పెద్ద సంఖ్యలో వలస కార్మికులు జీవనోపాధి కోసం రాష్ట్రం వదలివెళ్లే బీహార్ వంటి రాష్ట్రంలో ఇచ్చిన ఈ కాలవ్యవధి చాలా స్వల్పం. అనేక ప్రాంతాల్లో వరద పరిస్థితుల వంటివి వుండగా వర్షా కాలంలో ఈ కసరత్తుకు అతి స్వల్ప వ్యవధి మాత్రమే లభించింది. బూత్స్థాయి అధి కారులు (బి.ఎల్.ఓ)లకు శిక్షణ లేని పరిస్థి తులలో ఇంత నిశితమైన ప్రక్రియ పూర్తి కావడం నిజంగానే అసంభవం. కనుకనే ఈ విషయంలో వచ్చిన తుది ఫలితం ఏమాత్రం ఆశ్చర్యం కలిగిం చేదిగా లేదు. 81 లక్షల మందికి పైగా ఓటర్లు తుది జాబితాలో పేరు పొందలేకపోయారు. 1.38 కోట్ల మంది ఓటర్ల చిరు నామాలు అనుమానాస్పదంగా వున్నాయన్నారు. తొమ్మిది లక్షల మందికి పైగా మహిళా ఓటర్లు తమ ఓటుహక్కు కోల్పోయారు. 14 లక్షల మందికి పైగా ఓటర్లకు ఒకటికి మించిన ఎపిక్ కార్డులున్నట్టు తేలింది. 100 మందికి పైగా ఓటర్లు వున్న ఆవాసాలు 2258 వున్నాయి. కనుక ఇది పారదర్శకంగా జరిగిందనడానికి ఎలాంటి ఆధారం లేదు. ఫిర్యాదులు లేని స్వచ్ఛమైన జాబితా ఎంతమాత్రం కాదు ఇది, తుది ఓటర్ల జాబితాలు తీవ్ర సందేహాలకు నిలయంగా మారాయి. బీహార్ శాసనసభ ఎన్నికల్లో బీజేపీకి మేలు చేసేందుకే ఈ తతంగం ఉద్దేశించబడిందని మొదటి నుంచి స్పష్టమవుతూనే వుంది. ఎందు కంటే గతంలో ఈ ఎన్నికలు హోరాహోరీ పోటా పోటీగా జరిగాయి. ఈసిఐ తలపెట్టిన 'సర్'ను బలపర్చేందుకు రంగంలోకి దిగింది బీజేపీ మాత్రమే. సహజం గానే ప్రతిపక్షాలు, ఆందోళన చెందిన పౌరులు గట్టిగా ఎదిరించేందుకు ముందు కొచ్చారు. దీన్ని చక్క దిద్దేందుకు రాజ్యాంగం ఇచ్చిన ప్రతి వేదికనూ వాడుకోవడానికి ప్రయత్నించారు. రాజకీయ పార్టీలూ పౌర సంఘాలు దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్లు ఇప్పటికీ సుప్రీంకోర్టు విచారణ లోనే వున్నాయి. అత్యున్నత న్యాయస్థానం ఈ.సి.ఐ ఆధార్ కార్డు అనే 12వ పత్రాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని పరిమిత మధ్యంతర ఉత్తర్వు ఇచ్చినప్పటికీ విస్తారమైన సమస్యలు మిగిలే వున్నాయి. ఓటర్ల సంఖ్య భారీ ఎత్తున తగ్గిపోయింది. ఈ.సి.ఐ ప్రయత్నమంతా మోసపూరితంగా వుందనేది ఇప్పుడు కండ్లకు కట్టినట్టు కనిపిస్తుంది. 2025 బీహార్ ఎన్నికలలో 'సర్' ప్రక్రియ చేపట్టడం అంటే.. 2003లో జరిగిందే మరోసారి జరుగుతున్నది తప్ప ఎంతమాత్రం అసాధారణం కాదని, ఈ.సి.ఐ ముందు నుంచీ వాదిస్తూ వచ్చింది. అయితే అప్పటి మార్గదర్శకాలను వెల్లడించాలని కోరగా ఎన్నికల సంఘం అందించలేదు. ఇందుకు సంబంధించి నాటి అధికార పత్రాలు అందుబాటులో లేవన్నది అపరిపక్వతను బయట పెట్టుకోవడమే గాక వ్యవస్థా గతమైన అసమర్థతను కూడా వెల్లడించుకుంది. అయితే వారు పచ్చి అబద్ధాలకు పాల్పడ్డారనేది ఇప్పుడు తేటతెల్లమైపోయింది. ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక (ఎ.డి.ఆర్) సుప్రీం కోర్టుకు నాటి ఈ పత్రాలను సమర్పించడాన్ని బట్టి ఇది అబద్ధమని తేలింది. 2003 ఆదే శాలు వేల పేజీలున్నాయి. ఈ కసరత్తు చేపట్టే తరుణంలో మూడు కోణాలలోనూ ఈ.సి.ఐ ఎలాంటి మోసానికి పాల్పడిందో ఇప్పుడు సంపూర్ణంగా తెలిసిపోయింది. ఇంకా ఏమైనా గజిబిజి అంటూ వుండి వుంటే నరేంద్ర మోడీ దళపతి అయిన హోంమంత్రి అమిత్ షా దాన్నీ లేకుండా చేశారు. పౌరులు కాని వారిని గుర్తించి తొలగించి పంపించేయ డానికే 'సర్' ద్వారా ప్రయత్నం జరిగిం దని ఆయన చెప్పేశారు. ఈ వాదనను సమర్థిం చుకోవడం కోసం ఆయన దేశ ముస్లిం జనాభాలో సాపేక్షంగా వచ్చిన స్వల్ప పెరుగుదలను నొక్కి చెప్పారు. ఈ పెరుగుదలకు కారణం సంతానోత్పత్తి రేటు పెరగడం గాక పెద్ద ఎత్తున జరిగిన చొరబాట్లేనని ఆయన మరీమరీ చెప్పారు. దేశంలో ముస్లిం జనాభా 24.6 శాతం చొప్పున పెరిగితే హిందూ జనాభా 4.5 శాతం చొప్పున తగ్గిపోతూ వస్తోందని ఆయన లెక్కలు చెప్పారు. ఈ వాదన ఆధారం గానే ఆయన పార్టీ ప్రభుత్వం చొర బాటుదార్లను గుర్తిస్తానంటున్నది. ఓటర్ల జాబితా నుంచి వారి పేర్లు తొలగించడానికి చేయవలసింది మొత్తం చేస్తుంది. ఉత్తరోత్తరా వారిని స్వదేశాలకు పంపించేస్తుంది అన్నారు. 'సర్' నేపథ్యమేమిటో ఆయన స్పష్టంగానే ఏకరువు పెట్టారు. అయితే పహల్గాంలో ఉగ్రవాదులను పట్టుకోవడంలో విఫలమైనట్టే ఆయన మంత్రివర్గం చొరబాటుదారులను స్పష్టంగా ఎత్తిచూపడంలోనూ ఘోరంగా విఫలమైంది. ఆ విధంగా విఫలమైన కారణంగా ఆయన ఇప్పుడు ఇసిఐ భుజాల మీద తుపాకి పెట్టి కాల్చాలని ప్రయత్నిస్తున్నారు. భారీ సంఖ్యలో న్యాయమైన భారతీయ ఓటర్ల పేర్లు తొలగించబడినా సరే 'సర్'ను ఎవరూ ఏ మాత్రం వ్యతిరేకించరాదని ఆయన చాలా మొండిగా కరుగ్గా చెబుతున్నారు. భారత దేశంలో జనాభా తీరుతెన్నుల గురించి 'ప్యూ' అధ్యయన కేంద్రం వెలువరించిన నివేదిక మతాల వారీ జనాభా వివరాలను పొందుపర్చింది. భారత దేశంలో మొత్తంగా జననాల రేటు తగ్గడమే కాదు. 2015లో ఈ తగ్గుదల దాదాపు అభివృద్ధి చెందిన సంపన్న దేశాలతో సమానంగా వుంది. ఇక భారతీయ ముస్లింలలోనూ జననాల రేటు ఒక మహిళకు 4.4 వుంటే ఇప్పుడు 2.6కు తగ్గి పోయింది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే డేటా ఆధారంగా చెబుతున్న లెక్కలివి. మరి చొరబాటుదారులు భారత దేశాన్ని హస్తగతం చేసేసుకుంటున్నారన్న కల్పిత కథ కాస్త యినా నిజం కాదని అమిత్షాకు చెప్పే వారెవరు? ఆయన ఉద్దేశం కేవలం అనిశ్చితిని, అభద్రతనూ పరస్పర ద్వేషాన్ని సృష్టించడం మాత్రమే. తద్వారా ఎన్నికల తరుణంలో మతపరమైన విభజన సృష్టించాలి. అయితే చాలా ప్రముఖంగా చెప్పుకో వలసిందేమింటే చొరబాటు దారులను గుర్తించడం కోసం జరిపిన 'సర్' ప్రక్రియ చివరకు తేల్చింది సున్నా. గుచ్చిగుచ్చి అడిగిన తర్వాత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తాము గుర్తించి ఓటర్ల జాబితా నుంచి తొలగించిన విదేశీ జాతీయుల వివరాలేంటో చెప్పలేకపోయారు. కనుక పారదర్శకంగా, ప్రజాస్వామిక ప్రక్రి యగా జరగాల్సిన 'సర్' రాజ్యాంగ పాలనా వ్యవస్థల ను ధ్వంసం చేసే తప్పుడు తంతుగా దిగజార్చబడిందని ఇప్పుడు సూర్యోదయ కాంతి అంత స్పష్టంగా రుజువైపోయింది.

# ప్రభుత్వ,ప్రవేట్ పాఠశాలలు అనే తేడా ఉండదు,అందరిని సమన దృష్టితో చూస్తాం




**డిప్యూటీ డీఈఓ పరమేశ్వరిమ్మ.**

**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్18(సూర్యరేఖ)** విద్యాశాఖ గోల్కొండ మండల డిప్యూటీ డీఈఓ పరమేశ్వరిమ్మ నూతనంగా భాద్యతలు చేపట్టిన సందర్భంగా తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మెనేజ్మెంట్ అసోసియెషన్ (ట్రస్మా) రాష్ట్ర ప్రతినిధి విఘేశ్వరా ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బీరప్పగారి గాలయ్య ఆధ్వర్యంలో ట్రాస్మా అసిఫ్ నగర్ మండల బృందం సభ్యులు మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చం,జ్ఞపికను అందజేసి శుభాబినందనాలు తెలిపారు.ఈ సందర్భంగా బీరప్పగారి గాలయ్య మాట్లాడుతూ..తమ పరిధిలోని ప్రవేట్ విద్యాసంస్థలకు సహాయ సహకారాలు ఉండాలని కోరారు.డిప్యూటీ డీఈఓ పరమేశ్వరిమ్మ స్పందిస్తూ..విద్యార్థులకు చదువు అందించే విషయంలో ప్రభుత్వ,ప్రవేట్ పాఠశాలలు అనే తేడా ఉండదని,అందరిని సమన దృష్టితో చూస్తూ సహాయ సహకారాలు అందించడం జరుగుతోందని పేర్కొన్నారు.డిప్యూటీ డీఈఓ సన్మాన కార్యక్రమంలో ట్రాస్మా అసిఫ్ నగర్ మండల అధ్యక్షులు,న్యూజెన్ విద్యాసంస్థ కరస్పాండెంట్ కపూరి రవి కుమార్,ప్రధాన కార్యదర్శి జితేందర్ సింగ్,ఉపాధ్యక్షులు కొత్తపల్లి రామ్ కుమార్,మితిలేష్,రత్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే





**భవిష్యత్తులో మండలాన్ని మరింత అభివృద్ధిలోకి తీసుకెళ్తాం..**
**మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**

**నిజాంపేట,అక్టోబర్18(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్,నందగోకుల్ తిప్పనగుల్ల గ్రామాలలో శనివారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పర్యటించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇంద్రమ్మ ఇండ్ల పనులను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు.ఇడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేసుకొని విడుతల వారీగా డబ్బులను వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మండలంలోని పలు ఇందిరమ్మ ఇండ్లను సందర్శించామన్నారు.గ్రామాలలో ప్రజలు పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో నిరుపేదలకు ఇల్లు అందించలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులకు ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారని భవిష్యత్తులో నిజాంపేట మండలాన్ని మరింత అభివృద్ధి,సేవా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతామని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం బచ్చురాజుపల్లి,జెడ్ చెరువు తాండ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ప్రభుత్వ ఏర్పాటు చేసినటువంటి కొనుగోలు కేంద్రాలను సద్వినియం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో రాజిరెడ్డి,మిషన్ భగీరథ ఏఈబిక్షపతి శరత్,తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు సుప్రభాతరావు,తాజా మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి,రమేష్ రెడ్డి,సీనియర్ నాయకులు పంజా మహేందర్ నసీరుద్దీన్ మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ కొమ్మాట బాబు,యూత్ అధ్యక్షులు రామచందర్ నాయక్,లింగంగౌడ్, కొమ్మట సత్యనారాయణ వై.వెంకటేశం, దేమే యాదగిరి ఆకుల బాలయ్య అందేస్వామి అజయ్ వినోద్ నాయక్ శ్రీనివాస్ నాయక్,నాగరాజు, సూరా రాములు గరుగుల శ్రీనివాస్,బోయిని చంద్రం ఆర్ఐ ఇమాద్ ఏపీఓ శ్రీనివాస్, ఏపీఎం.అశోక్ కార్యదర్శులు నాగలక్ష్మి మమత రాము నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేటలో బీసీ బంద్ సంపూర్ణం




**నిజాంపేట,అక్టోబర్18(సూర్యరేఖ)** బీసీ రిజర్వేషన్లు కల్పించాలని ఉద్దేశంతో ఉమ్మడి బీసీ సంఘాల నాయకులు చేపట్టిన బీసీ బంద్ ప్రశాంతంగా శనివారం కొనసాగింది.నిజాంపేట మండల కేంద్రంలో నిత్యం రద్దీగా ఉండే నూతన బస్టాండ్ ప్రయాణికులు లేక వెలవెలపోయింది.ఈ మేరకు బీసీ బంద్ కు కాంగ్రెస్,బిజెపి,బీఆర్ఎస్, సిపిఐ పార్టీల నాయకులు మద్దతు ఇవ్వడంతో సజావుగా కొనసాగింది.ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పహారా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ... బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి కల్పించకపోవడం హేమమైన చర్య అన్నారు.బీసీ బందుకు అన్ని పార్టీ వర్గాల వారు మద్దతుగా ఉండి బందును విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.అనంతరం గ్రామంలో బిసి నినాదాలతో గ్రామంలోని పురవీధుల గుండా ర్యాలీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ మండల అధ్యక్షులు మౌవురం రామచంద్రం,వివిధ పార్టీల నాయకులు రంజిత్ గౌడ్, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,చిమ్మమైన శ్రీనివాస్,ఆకుల మహేష్ మావురం రాజు గరుగుల శ్రీనివాస్ బాలా గౌడ్ సిద్ధరాంరెడ్డి మహేష్ గౌడ్ కొమ్మట సుధాకర్, చంద్రయ్య ఫాజిల్ అబ్దుల్ అజీజ్ వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్ శేఖర్ బన్నీ శివకుమార్ స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాబాట..



**నిజాంపేట,అక్టోబర్18(సూర్యరేఖ)** మండల కేంద్రంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమం చేపట్టామని విద్యుత్ ఏఈ గణేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సిజిఎం ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాబాట కార్యక్రమం చేపట్టామని ఈ కార్యక్రమం యొక్క ముఖ్యఉద్దేశం గ్రామాలలో కరెంట్ వినియోగదారుల సమస్యలకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమం వారం రోజులపాటు కొనసాగుతుందని మంగళవారం,గురువారం, శనివారాలు కొనసాగు తాయన్నారు.దీనికి గ్రామాలలోని ప్రజల సహకారం ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు సంజీవ్,లైన్మెన్ రమేష్,రాజేష్, గ్రామస్తులు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో బాకీ కార్డుల పంపిణీ..



**నిజాంపేట,అక్టోబర్18(సూర్యరేఖ)**మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో శనివారం బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ బాకీ కార్డులను అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో గద్దెనెక్కిందని కాంగ్రెస్ ఇచ్చినటువంటి హామీలను బాకీ కార్డుల ద్వారా ప్రజలకు అందిస్తున్నామన్నారు.కాంగ్రెస్ ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చేంత వరకు బీఆర్ఎస్ పార్టీ పక్షాన పోరాడుతామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ కిష్టారెడ్డి,మాజీ కోఆప్షన్ సభ్యులు గౌస్ వెంకటస్వామి స్వామిగౌడ్, మహేష్ దుబ్బరాజాగౌడ్,అంజా గౌడ్,శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మంజూరు పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే



**నిజాంపేట,అక్టోబర్18(సూర్యరేఖ)** మండలాల పునర్విభజనలో భాగంగా నిజాంపేట మండలాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేసి తొమ్మిది సంవత్సరాలు పూర్తయి తరుణంలో విలేకరులుగా కొనసాగుతున్న వారికి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఇండ్ల స్థలాల పట్టాల మంజూరి పత్రాన్ని విలేకరులకు అందజేయడం జరిగింది.గత ప్రభుత్వం ఇండ్ల పట్టాలు,ఇళ్ల స్థలాలు ఇస్తామని చెబుతూ కాలయాపన చేసి ఆశలు చూపి చివరకు ఎలాంటి లబ్ది చేయలేదని పేర్కొన్నారు.ఈ క్రమంలో స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,కు విన్నవించుకోగా ఎమ్మెల్యే వెంటనే స్పందించిన ఆయన మండలంలోని ఆయా గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల సందర్శనలో భాగంగా విలేకరులకు ఇండ్ల స్థలాల పట్టాల మంజూరు పత్రాన్ని జర్నలిస్టులకు అందజేశారు.ఇండ్లపట్టాల మంజూరు పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యేకు నిజాంపేట విలేకరులు కృతజ్ఞతలు తెలిపారు.

## కల్వకుంటలో బీసీ బంద్ విజయవంతం..




**నిజాంపేట,అక్టోబర్18(సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో శనివారం బీసీ సంక్షేమ సంఘం మండల ప్రధాన కార్యదర్శి రంగ కృష్ణ,ఆధ్వర్యంలో బీసీ బంద్ చేపట్టారు.గ్రామంలోని వాణిజ్య వ్యాపార సంస్థలు సంపూర్ణంగా మద్దతు తెలిపాయని బంద్ ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ముత్యాల లక్ష్మణ్,మద్దెల లక్ష్మణ్ రాజు,మన్నే మైపాల్,మన్నే స్వామి అశోక్,నవీన్,మద్దెల భాను,బాస శ్రీకాంత్,బాస అంజయ్య,కమ్మరి రామస్వామి,బెస్త స్వామి,ముత్యాల స్వామి, మంగలి రమేష్,ఎన్నే మహేష్, బోనాల కుమార్, నజీర్,కుంచన రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో బంద్ విజయవంతం






**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం కొనసాగిస్తామని జేఏసీ నేతల హెచ్చరిక**

**ఉప్పల్,అక్టోబర్18 (సూర్యరేఖ)**బి.సీలకు 42శాతం రిజర్వేషన్ల సాధనకై శనివారం బి.సి జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు బీ.సీ జేఏసీ ఉప్పల్ ఆధ్వర్యంలో ఉప్పల్,చిల్కానగర్, రామంతపూర్,మల్లాపూర్ తదితర డివిజన్లలో బంద్ సంపూర్ణంగా విజయవంతమైంది.తెలంగాణ రాష్ట్ర సాధనకై సబ్బన్న వర్గాల ప్రజలు కదిలిన రీతిలో నేడు బీసీ బిడ్డలంతా స్వచ్ఛందంగా, శాంతియుతంగా,సంపూర్ణంగా బంద్ నిర్వహించారు. వ్యాపార సంస్థలు పాఠశాలలు కళాశాలలు కంపెనీలు,కార్యాలయాలు పూర్తిగా మూతపడ్డాయి,ఆర్టీసీ బస్సులు తిరగలేదు.ఈ బంద్ కు అన్ని రాజకీయ పార్టీలు,ప్రజాసంస్థలు మద్దతు పలికి బందులో సంపూర్ణంగా పాల్గొన్నారు.మొదట ఉదయం 5 గంటలకే బీసీ జేఏసీ ఉప్పల్ నాయకుల ఆధ్వర్యంలో ఉప్పల్ బస్ డిపో ఎదురుగా ధర్నా నిర్వహించి బస్సులను నడవకుండా పూర్తిగా ఆపివేయడం జరిగింది. హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిని స్తంభింప చేయడం జరిగింది. అనంతరం బి.సి జేఏసీ ఉప్పల్ నాయకులంతా ఉప్పల్,చిలకానగర్ ,రామంతపూర్,మల్లాపూర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి 500 మందితో ప్రదర్శనగా బైక్ ర్యాలీలు నిర్వహించి ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద గల అంబేద్కర్ విగ్రహ వద్ద సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నేతలు మాట్లాడుతూ...సమాజంలో అరవై శాతంగా ఉన్న బీసీ జనాభాకు అనుగుణంగా 42శాతం రిజర్వేషన్లను విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో వర్తింపజేయాలని అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి బాధ్యత వహించాలని కోరారు. ఇప్పటికైనా తమిళనాడు తరహాలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని పలువురు నేతలు కోరారు.దీనికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి సమస్యను పరిష్కరించాలని కోరారు.ఓట్లు మావే సీట్లు మాకే!,బంద్ ఫర్ జస్టిస్ !అనే నినాదాలతో బీసీ ప్రజలంతా సబ్బన్న వర్గాలు అన్ని ప్రాంతాల నుంచి కదిలి ఉప్పల్ రింగ్ రోడ్ లోని రోడ్డుపై బైఠాయించారు.ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీలు కళ్ళు తెరిచి వెంటనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఉత్తర్వులు అమలుపరిచేలా చర్యలు గైకొనాలి అని డిమాండ్ చేశారు.ఈ పోరాటం బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధించేవరకు కొనసాగుతుందని బి.సీ బిడ్డలంతా ఐక్యంగా పోరాడుతామని తెలిపారు. రాజకీయ పార్టీలు తమ ద్వంద నీతిని వీడి బీసీలకు రిజర్వేషన్లపై చిత్తశుద్ధితో కృషి చేసి సాధించాలని కోరారు.ఈ బందులో పాల్గొన్న బీసీ బిడ్డలంతా ఐక్యంగా,క్రమశిక్షణతో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా శాంతియుతంగా బంధు నిర్వహించడం బీసీల ఐక్యతకు నిదర్శనం అని పలువురు నేతలు తెలిపారు.ఈనాటి తెలంగాణ బందును విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి బీసీ జేఏసీ ఉప్పల్ తరుపున కృతజ్ఞతలు తెలియపరిచారు.ఉప్పల్ బీసీ జేఏసీ నేతలు నేర్ధం భాస్కర్ గౌడ్(తెలంగాణ ఉద్యమకారుడు) దేవసాని బాలచందర్,గడ్డం సాయికిరణ్,అంబటి జగదీష్ ముదిరాజ్,పి వెంకటేష్,గజ్జల సత్యరాజ్ గౌడ్, తెలంగాణ సంపత్,బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ విట్టల్, పిట్టల నరేష్,సంఘీ స్వామి యాదవ్ తిరుపతి గోనే శ్రీకాంత్,యాదయ్య ప్రసాద్ లతోపాటు అఖిలపక్ష నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధిని నిర్మూలించేందుకు ముందస్తు టీకా వేయించాలి..

**పశు వైద్యాధికారి డాక్టర్ తిరుపతి**



**మందమర్రి,అక్టోబర్18(సూర్యరేఖ)** పశువుల యజమానులు నిర్దిష్ట సమయంలో ముందస్తు టీకాలు వేయించుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ తిరుపతి పాడి రైతులకు సూచించారు.జాతీయ జంతువ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా గాలికుంటు వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో శుక్రవారం మండలంలోని సారంగపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆవులకు, గేదెలకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. అనంతరం పాడి రైతులకు గాలికుంటు వ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ తిరుపతి మాట్లాడుతూ...గాలికుంటు ఒక వైరల్ వ్యాధి అని, ఇది ప్రధానంగా ఆవులు గేదెలు గొర్రెలు వంటి జంతువుల నోరు,నాలుక,కాళ్ల వద్ద పుండ్లు లేదా బుడగలు రూపంలో కనిపిస్తుందని,ఈ వ్యాధి కారణంగా పశువుల పాల ఉత్పత్తి,పునరుత్పత్తి సామర్థ్యం తగ్గి పోతుందని తెలిపారు.పశువుల యజమానులు నిర్దిష్ట సమయంలో వాటికి ముందస్తు టీకాలు వేయించుకోవాలని,6 నెలలు నిండిన దూడ నుండి అన్ని ఆవులకు,గేదెలకు వేయించాలని, తద్వారా పశువులు గాలికుంటు వ్యాధి బారిన పడకుండా కాపాడు కోవచ్చున్నారు.ప్రభుత్వం సంవత్సరానికి రెండు సార్లు ఉచిత టీకా వేస్తుందని ఈ అవకాశాన్ని మండలంలోని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ అధికారి ఇ. కృష్ణవేణి గోపాల మిత్రులు ఎంరమేష్ రాయమల్లు, అనూప్ మధుకర్ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు బీఆర్ఎస్ పోరు ఆగదు

**శ్రీధర్ సాగర్.**



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్18(సూర్యరేఖ)** బీసీ వర్గాలకు న్యాయం చేయాలన్న ఆలోచనతోనే బీఆర్ఎస్ పార్టీ ముందుకు సాగుతోందని,బీసీ రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం ఆగదని బీఆర్ఎస్ పార్టీ గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు కోడూరు శ్రీధర్ సాగర్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన బీసీ బంద్ లో భాగంగా శనివారం కార్వాన్ నియోజకవర్గంలో జరిగిన బంద్ కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో బీఆర్ఎస్ పార్టీ గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు కోడూరు శ్రీధర్ సాగర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీధర్ సాగర్ మాట్లాడుతూ...బంద్ కార్యక్రమం విజయవంతం అయిందన్నారు. దేశం లో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని మొదటి నుండి బీఆర్ఎస్ పార్టీ నినాదంగా పెట్టుకుందని అన్నారు.బీసీలకు న్యాయం జరిగే విషయంలో బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు కూడా ముందుండి పోరాటం చేస్తుందని శ్రీధర్ సాగర్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక, బీజేపీ,కాంగ్రెస్ వివిధ సంఘాల నేతలు గోదా వెంకటేష్,అంబటి శ్రీనివాస్,ప్రభు పూజారి పంబి శ్రీనివాస్,ఆకుల గోవర్ధన్,యశ్వంత్ చారి తదితరులు భారీగా పాల్గొన్నారు.

# బీసీలకు న్యాయమైన వాటా దక్కాల్సిందే

**మిత్రకృష్ణ**



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్18(సూర్యరేఖ)**రిజర్వేషన్ల అమలులో బీసీలకు న్యాయమైన వాటా దక్కాల్సిందేనని ఉమ్మడి రాష్ట్ర ఎస్సీ సేల్ మాజీ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆయిందాల కృష్ణ (మిత్రకృష్ణ) డిమాండ్ చేశారు.బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ (బీసీ జేఏసీ)రాష్ట్ర బంద్ లో భాగంగా శనివారం కార్వాన్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని జరిగిన బీసీ ధర్నాలో మిత్రకృష్ణ పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా మిత్రకృష్ణ మాట్లాడుతూ... రిజర్వేషన్ల అమలులో బీసీలకు అన్యాయం జరిగిందని ఆవేదనవ్యక్తం చేశారు. ఇందులో డబుల్ గేమ్ ఆడుతున్న బీజేపీకి బీసీలు మనుషులుగా కనిపించడం లేదా అని ప్రశ్నించారు.బీసీల పాపం బీజేపీకి తగులుందని కాంగ్రెస్ కు క్రెడిట్ దక్కుతుందని, అనుకుంటే అది మీరే తీసుకోండి అని హితవు పలికారు.రాష్ట్ర గవర్నర్ ఒక్క సంతకం పెట్టి,బీసీ బిల్లుకి ఆమోదం తెలిపి ఉంటే ఎక్కడా సమస్య వచ్చేది కాదన్నారు.బీసీలకు న్యాయమైన రిజర్వేషన్ల వాటా దక్కే వరకు బీసీలందరూ ఐకమత్యంగా పోరాడుదాం అని మిత్రకృష్ణ పిలుపునిచ్చారు.

## సికింద్రాబాద్ బంద్‌లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖచ ఎమ్మెల్యే శ్రీ గణేష్

**సికింద్రాబాద్ :** తెలంగాణ బీసీ జేఏసీ ఇచ్చిన బిసి బంద్ పిలుపులో భాగంగా సికింద్రాబాద్ రేతి ఫైల్ బస్ స్టాప్ వద్ద మంత్రి కొండా సురేఖ, కంటోన్మెంట్ శాసనసభ్యుడు శ్రీ గణేష్ బంద్ లో పాల్గొన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం కేబినెట్ లో తీర్మానం చేసి అసెంబ్లీలో ఆమోదించిందని అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు పై గవర్నర్ సంతకం చేయకపోవడం మూలంగానే బీసీల రిజర్వేషన్ అంశం మరుగున పడిందని అన్నారు. గవర్నర్ నిర్ణయం తీసుకుని ఉంటే ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికలు 42% బీసీ రిజర్వేషన్లతో జరిగేవని అన్నారు. భాజపా కుట్ర పూరితంగా వ్యవహరిస్తూ బీసీల పట్ల చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తుందని అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లుపై గవర్నర్ నిర్ణయం తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ బిల్లుకు అడ్డుపడి ఆమోదం పొందకుండా చేసింది భాజపా అని దుయ్యబట్టారు. కోర్టులలో కేసులు వేసి బీసీ లకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.

## నేడు శివ మార్కండేయ దేవాలయ ట్రస్ట్ సమావేశం..

**గంజి రఘునాథ్**



**నాంపల్లి,హైద్రాబాద్, అక్టోబర్18 (సూర్యరేఖ)** కార్వాన్ మార్కండేయ భవనంలో రాబోయే వార్షికోత్సవం గురించి చర్చించుటకోసమై 19వ తేదీ ఆదివారం ఉదయం 9:30 గం.లకు ఆటిపాముల నర్సింగ్ రావు అధ్యక్షతన శ్రీశివ మార్కండేయ దేవాలయ ట్రస్ట్ సమావేశం నిర్వహించబడుతుందని కార్వాన్ పద్మశాలీ యువజన సంఘం అధ్యక్షులు గంజి రఘునాథ్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా గంజి రఘునాథ్ మాట్లాడుతూ...ఈ సమావేశానికి శ్రీశివ మార్కండేయ దేవాలయ ట్రస్ట్ సభ్యులు, శ్రీమార్కండేయ భవన్ ట్రస్ట్ సభ్యులు,పద్మశాలీ సంఘం సభ్యులు,పద్మశాలీ యువజన సంఘం సభ్యులు,పద్మశాలీ మహిళా సంఘం సభ్యులు అందరూ సమయానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని శ్రీశివ మార్కండేయ దేవాలయ ట్రస్ట్,కార్వాన్ పద్మశాలీ యువజన సంఘం అధ్యక్షులు గంజి రఘునాథ్,లు తెలిపారు.

## ఏసీబీ వలలో మరో అవినీతి చేప..

**రాజేంద్రనగర్లో అవినీతి నిరోధక శాఖ దూకుడు పెంచింది..**

**రూ.30 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ అసిస్టెంట్ ఇంజినీర్**



**రాజేంద్రనగర్,అక్టోబర్18 (సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అవినీతి నిరోధక శాఖ దూకుడు పెంచింది.వరస దాడులతో అవినీతికి పాల్పడుతున్న అధికారుల వెన్నుల్లో వణుకు పుట్టిస్తుంది.ఇదే క్రమంలో అవినీతి నిరోదక శాఖ అధికారుల వలకు మరో విద్యుత్ అవినీతి అధికారి చిక్కాడు.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి హిమాయత్ సాగర్ సెక్షన్ గంధంగూడ 33/11 కేవీ సబ్ స్టేషన్ అసిస్టెంట్ ఇంజినీర్ అమర్ సింగ్ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు. అపార్ట్మెంట్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కోసం దరఖాస్తు చేసుకోగా ఏఈ లంచం డిమాండ్ చేశాడు. శనివారం బాధితుడి నుంచి రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏఈపై కేసు నమోదు చేసి నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు.ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా లంచం డిమాండ్ చేసేవ్త ఏసీబీ టోల్ ఫ్రీనంబర్ 1064 నంబర్‌కు సమాచారం అందించాలని ఏసీబీ ఉన్నతాధికారులు ప్రజలకు సూచించారు.

## బంద్ ఫర్ జస్టిస్,లో పాల్గొన్న నారాయణపేట కాంగ్రెస్ శ్రేణులు..




**నారాయణపేట,అక్టోబర్18 (సూర్యరేఖ)** నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి, మాజీ డిసిసి అధ్యకులు కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు పరచాలని తెలంగాణ వ్యాప్తంగా అన్ని పార్టీల సహకారంతో చేపట్టిన బంద్ కు మద్దతుగా నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏఎంసి చైర్మన్ రాంపురం శివారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీబంద్ లో పాల్గొంది.రిజర్వేషన్ల అంశాన్ని 9వ,షెడ్యూల్లో చేర్చి చట్టసవరణ చేయాలని డిమాండ్ చేశారు. చట్ట బద్దంగా చేసిన సవరణలను చూసి తెలంగాణకు బీసీ రిజర్వేషన్ ఇచ్చేలా కృషిచేయాలని ప్రధానిని కోరారు.బస్సులు బయటకు వెళ్లకుండ నారాయణపేట ఆర్.టి.సి.బస్ డిపో ముందు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పై ఆయన మండి పడ్డారు.బీసీ రిజర్వేషన్లపై కేంద్రం ఎందుకు సైలెంట్ గా ఉందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.తెలంగాణ బీజేపీ ఎంపీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడితేవాలని కోరారు.ఈ కార్య క్రమంలో నారాయణపేట పట్టణ అధ్యకులు సలీం,జిల్లా మత్స్యకార సంఘం అధ్యకులు కాంతు ముదిరాజ్,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యకుడు కోట్ల మధుసూదన్ రెడ్డి,ఆర్టిఓ మెంబర్ పోషల్ రాజేష్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యకులు సరాఫ్ నాగ రాజు,మాజీ కౌన్సిలర్ రమేష్,సాయిబాబాలతో పాటు బీసీ సంఘాల,అఖిలపక్షం నాయకులు పాల్గొన్నారు.

## బంద్ విజయవంతం చేసిన అఖిల పక్ష పార్టీల నాయకుల అందరికీ ధన్యవాదాలు.

సరస్ నాగరాజు,డాక్టర్ సాయిబాబా



**నారాయణపేట,అక్టోబర్18(సూర్యరేఖ):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని చెప్పి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బంద్ లో పాల్గొని విజయవంతం చేసిన అందరికీ బీసీల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా సరప్ నాగరాజు,డాక్టర్ సాయిబాబా,లు మాట్లాడుతూ...పార్టీలకు అతీతంగా బంద్ ను విజ యవంతం చేయడానికి పాల్గొని కృషిచేసిన ప్రతి ఒక్కరికి,ప్రజలకు బీసీల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు,ఇలాగే అందరం కలిసికట్టుగా రిజర్వేషన్లు సాధించేవరకు ఈ పోరాటాలని కొనసాగించాలని,ఈ పోరాటంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని అన్నారు.శుక్రవారం జరిగిన బంద్ విజయవంతం కోసం కృషి చేసిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో బోయ లక్ష్మణ్,కన్నె జగదీష్ లు ఉన్నారు.

## మందమర్రిలో ఘనంగా బాల్క సుమన్ పుట్టిన రోజు వేడుకలు..



**మందమర్రి,అక్టోబర్18(సూర్యరేఖ)** చెన్నూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్కసుమన్ పుట్టిన రోజు వేడుకలను మందమర్రి పట్టణంలో ఘనంగా నిర్వహించారు.శుక్రవారం పట్టణంలోని పాత బస్టాండ్ జయశంకర్ సార్ చౌరస్తాలో పెద్దపల్లి మాజీ ఎంపీ,చెన్నూరు మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాల్కసుమన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత బాల్కసుమన్ ఆరోగ్యంగా ఉండాలని, ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రాబోయే రోజుల్లో బాల్కసుమన్ ఉన్నత పదవులని అలంకరించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని,ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.పార్టీ గెలుపు కోసం నిరంతరం సైనికులుగా పనిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ బీఆర్ఎస్, టీబీజీకేస్ యూనియన్ నాయకులు,అన్ని గనుల ఫిట్ కార్యదర్శిలు,వార్డు అధ్యక్షులు, యూత్ విద్యార్థి సోషల్ నాయకులు,మహిళ నాయకురాళ్ళు, పాల్గొన్నారు.

## దామరగిద్ద మండలంలో బంద్ విజయవంతం..




**నారాయణపేట,అక్టోబర్18(సూర్యరేఖ)** బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని చేపట్టిన బంద్ సందర్భంగా "నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ సందర్భంగా దామరగిద్ద మండలకేంద్రంలో జరిగిన రాస్తారోకో కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ మండల నాయకులు తాయప్ప మాట్లాడుతూ...బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు పెద్దింటి రామకృష్ణ,అఖిల పక్ష పార్టీల నేతలు ఖాజామియా ఈదప్ప వీరప్ప,జోషి, శివకుమార్,గోపాల్ రావు సత్యనారాయణ,పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి మధు,నాయకులు రాజు చంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్యామతాండలో విద్యుత్ షాకుతో ఆవు మృతి..



**నాగల్ గిద్ద,అక్టోబర్ 18 (సూర్యరేఖ)** మండల పరిధిలో శ్యామతండలో శనివారం విద్యుత్తు షాకుతో ఆవు మృతి చెందింది.తాండకు చెందిన చౌహన్ హేమ్ల తన వ్యవసాయ పొలంలో ఆవు మేపుతుండగా సమీపంలో విద్యుత్తు ట్రాన్స్ఫారంకు తగిలి ఆవు షాక్ గురవడంతో అక్కడికి అక్కడే మృతి చెందిందని బాధితుడు వాపోయాడు.మృతి చెందిన ఆవు సుమారు రూ.60వేలు ఉంటుందన్నారు.ప్రభుత్వం తనను తనను ఆదుకోవాలని బాధితుడు కోరారు.

# జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి బండి ప్రభాకర్ యాదవ్ దరఖాస్తు






**బెల్లంపల్లి,అక్టోబర్18 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని తిరుమల హిల్స్ ఆర్వీ గార్డెన్‌లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియలో భాగంగా సంఘటన సృజన్ అభియాన్ కార్యక్రమం టీపీసీసీ ఆదేశాల మేరకు బెల్లంపల్లి శాసనసభ్యుడు గడ్డం వినోద్ వెంకటస్వామి ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ పరిశీలకులు డాక్టర్ నరేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి టీపీసీసీ ఓబీసీ స్టేట్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్ దరఖాస్తు సమర్పించారు.బెల్లంపల్లి మరియు మంచిర్యాల జిల్లాలో ప్రతి ఒక్కరికి సహాయ సహకారాల పట్ల ఎప్పుడూ ముందుండే నాయకుడిగా బండి ప్రభాకర్ యాదవ్ పేరు ప్రఖ్యాతులు పొందారు. ప్రజల సమస్యల పట్ల చిత్తశుద్ధి,సేవాభావం కలిగిన ఆయనకు కార్యకర్తలు ప్రజలు పూర్తి మద్దతు తెలుపుతున్నారు.బెల్లంపల్లి జిల్లా మొత్తం ఆయనకు మద్దతు లభిస్తుందని స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జమ్మికుంట విజయ్,ఖదీర్ బేగ్,బండి లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల అభిప్రాయం మేరకే కాంగ్రెస్ నాయకుల నియామకం








ఏఐసీసీ అబ్జర్వర్ డా.అంజలి నింబాల్కర్

**ఉప్పల్,అక్టోబర్ 18 (సూర్యరేఖ)** కార్యకర్తల అభిప్రాయం మేరకే పార్టీ నాయకుల నియామకం జరుగుతుందని ఏఐసీసీ అబ్జర్వర్ డాక్టర్ అంజలి నింబాల్కర్ పేర్కొన్నారు.పార్టీ అగ్రనేతలు మల్లి ఖార్జున ఖర్గే, రాహుల్‌గాంధీల ఆలోచన మేరకు ప్రజాస్వామ్య బద్ధంగా నాయకత్వ నియామకం జరుగుతుందన్నారు. మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడి నియామకం కోసం ఉప్పల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వ ర్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఉప్పల్‌లోని శ్రీరస్తు ఫంక్షన్‌హాల్‌లో జరిగిన సమావేశానికి ఏఐసీసీ అబ్జర్వర్ డా.అంజలి నింబాల్కర్ విచ్చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని బూత్ స్థాయి నుంచి పై వరకు అందరి అభిప్రాయాలకు తీసుకున్నారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్ ,చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి,ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి,డివిజన్ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు,ఎస్ సి సెల్,ఓ బి సి సెల్ నాయకులు ఉప్పల్ నియోజక వర్గ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామంతాపూర్,హబ్సిగూడలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే ఎన్ వివిఎస్ఎస్ ప్రభాకర్ నిరసన ర్యాలీ



**ఉప్పల్,అక్టోబర్18(సూర్యరేఖ)** వెనుకబడిన వర్గాలకు 42శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో కల్పించాలని కోరుతూ బీసీ జేఏసీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర బంద్ ఫర్ జస్టిస్ పిలుపుకు మద్దతు పలికిన బీజేపీ సందర్భంలో శనివారం రామంతపూర్,హబ్సిగూడలలో ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వివిఎస్ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు పెద్ద ఎత్తున ఉదయం నుంచి ఊరేగింపులు తీసి బంద్ కు మద్దతుగా ర్యాలీలు నిర్వహించారు. హబ్సిగూడ రామంతపూర్లలో ఉన్న వాణిజ్య సంస్థలు, బ్యాంకులు హోటల్స్, పాఠశాలలు,కళాశాలలు స్వచ్ఛందంగా బందును పాటించారు.ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగల సంతోష్ గుప్తా,బిజెపి సీనియర్ నాయకులు ముత్తినేని జగదీష్ సోమశేఖర్ గౌడ్, రేవు నరసింహకురుమ,వల్లపు జగన్ యాదవ్,తాళ్ల బాలకృష్ణగౌడ్ వెంపటి శ్రీనివాస్ రఘుపతిగౌడ్ శాగా రవి మోహన్ కృష్ణ,కుమారస్వామి,పలుగుల అంజయ్య పటేల్ దర్శనల సుధాకర్,వేముల తిరుపతయ్య మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఉపేందర్ యాదవ్ మల్లేష్ యాదవ్ బాసర్ల లింగం వెంకటేష్ గుప్తా పడిగం నగేష్ నారాయణదాస్ తమ్మలి రవి నిరంజన్ గౌడ్ బొడ్డుపల్లి ఆనంద్ పర్వతాలు శ్యామ్, సురేష్ మహిళా నాయకురాలు అంబాటి భాగ్యలక్ష్మి తాళ్ల మంగాగౌడ్,మరియు బీసీ సంఘాల నాయకులు పలు కుల సంఘాల నాయకులు స్వచ్ఛంద సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ పట్టణంలో బంద్ ప్రశాంతం..

**నారాయణపేట,అక్టోబర్18(సూర్యరేఖ)** బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలుచేయాలని డిమాండ్ తో రాష్ట్ర బంద్ పిలుపుమేరకు నారాయణపేట జిల్లామక్తల్ పట్టణంలో అఖిల పక్ష పార్టీలు,బిసి సంఘాల ఆద్వర్యంలో బంద్ సంపూర్ణంగ కొనసాగింది.తెలంగాణ,కర్ణాటక సరిహద్దు గల మక్తల్ బస్టాండ్ లో ప్రయాణికులు లేక పోవడంతో బస్టాండ్ ప్రాంగణం నిర్మానుష్యంగా మారి పోయింది.అందులో భాగంగా అఖిల పక్ష పా ర్టీల ఆద్వర్యం లో మక్తల్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలనే డిమాండుతో నిరసన కార్యక్రమం చేపట్టారు.



# బీసీ జేఏసీ బంద్ కు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ లో బైక్ ర్యాలీ

**మల్కాజ్గిరి పార్లమెంట్ కన్వీనర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్**



**ఉప్పల్,అక్టోబర్18(సూర్యరేఖ)** బీసీ రిజర్వేషన్లు 42శాతం అమలు చేయాలని శనివారం బీసీ సంఘాల ఇచ్చిన పిలుపుమేరకు మల్కాజిగిరి పార్లమెంట్ ఉప్పల్ తెలుగుదేశం పార్టీ ర్యాలీ నిర్వహించి బంద్ ను జయప్రదం చేయడం జరిగినది.మల్కాజ్గిరి పార్లమెంట్ కన్వీనర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ ర్యాలీలో ఉప్పల్ డివిజన్ మాజీ అధ్యక్షులు ప్రకాష్ తిక్క,చిల్కానగర్ డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అంతకల్లా అశోక్,సీనియర్ నాయకులు కల్లూరి వేణు,రామంతపూర్ డివిజన్ కాంట్రాక్టర్ కార్పొరేటర్ గిరి మహారాజ్,కొట్టాల బాలరాజ్,డాన్ బిక్షపతి,తోట అశోక్ సుధాకర్ నర్సింగ్ రావు,కిషన్ గౌడ్,రైడర్ రాజు నాయకులు బంద్,లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందికంటి అశోక్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో బీసీ జనాభా నిష్పత్తి ప్రకారం విద్య,ఉద్యోగాలు రాజకీయ ప్రతినిధిత్వంలో 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ ఉద్యమం సామాజిక న్యాయం, సమానత్వం మరియు సమగ్ర అభివృద్ధి అనే విలువలపై ఆధారపడి ఉందని వారు స్పష్టం చేశారు.ప్రభుత్వం బీసీ వర్గాలకు అన్ని రంగాల్లో తగిన వాటా కల్పించాలన్న తమ వాగ్దానాన్ని నెరవేర్చాలని వారు కోరారు.

# బీసీ రిజర్వేషన్లకు బీజేపీ,బీఆర్ఎస్ నే అడ్డంకి.!





**ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి**
**బీసీ'బంద్ సంపూర్ణం..ప్రశాంతం..పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు..**

**ఉప్పల్,అక్టోబర్18 (సూర్యరేఖ)** బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం కూడా చేయడం జరిగిందన్నారు.కానీ బీసీలకు 42శాతం రిజర్వేషన్లు రాకుండా బీజేపీ,బీఆర్ఎస్ అడ్డుకున్నాయని ఆరోపించారు.ఈ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని కోరారు.ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం బీసీ బంద్ సంపూర్ణంగా ప్రశాంతంగా జరిగింది.కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధి తాఫిక్ డివిజన్ అధ్యక్షులు రఫిక్,వాళ్ళపు శ్రీకాంత్ యాదవ్ నామ్ రాజీరెడ్డి,లుకాస్,అలీం,మెంగ శోభ బుల్లెట్ అశోక్,భాస్కర్ గంగపుత్ర,జిల్లు బిరాన్ ముత్యాల బాబురావు,పూస సత్తయ్య,షాగా శ్రీధర్ చిన్న జంగయ్య,పెద్ద జంగయ్య,సత్తి రెడ్డి పోలిశెట్టి సుధాకర్ మిట్టుగౌడ్,గొలుసుల స్వామి సందీప్ భాస్కర్ జి.స్వామి,సాయి యాదవ్ నయీమ్ అరుణ్ సాయి కశ్మల్లా శంకర్,నాగ మల్లయ్య డేవిడ్ వెంకట్ రెడ్డి నాగేశ్వరావు మధు బాబు బ్రహ్మ చారి సచిన్ నర్సిములు చారి పాండురంగచారి యాదగిరి అనిల్ తదితరులు పాల్గొన్నారు

# బీసీ బంద్ విజయవంతం






**మంథనిలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ.**

**మంథని,అక్టోబర్18 (సూర్యరేఖ)** తెలంగాణలోని బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో చట్టసభలలో విద్యా ఉద్యోగ ఉపాధి రంగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే ప్రధాన డిమాండ్ తో శనివారం బీసీ సంఘాల ఐక్యవేదిక, అఖిలపక్ష పార్టీలు,ప్రజా సంఘాలు ఇచ్చిన తెలంగాణ బంధు విజయ వంతంగా ముగిసింది.ఇందులో భాగంగా బిజెపి మంథని పట్టణశాఖ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని గాంధీ చౌక్ నుండి పురవీధుల గుండా వ్యాపార వాణిజ్య సంస్థలు విద్యాసంస్థలు ఆటోలు, హొటల్లు అన్ని దుకాణాల సముదాయాలను బంద్ చేయించారు.అనంతరం పాత పెట్రోల్ బంక్ దగ్గర రాస్తారోకో నిర్వహించి బీసీల రిజర్వేషన్ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గంట సేపు రాస్తారోకో నిర్వహించారు.

ఈసందర్భంగా బిజెపి మంథని పట్టణ అధ్యక్షులు సబ్బని సంతోష్ నాయకులు బూడిద తిరుపతి మాట్లాడుతూ... బీసీల రిజర్వేషన్ పట్ల తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనబడుతుందని,ఒకవైపు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నా మని బీసీ ప్రజలను మభ్యపెట్టి ఈ 42 శాతంలోనుంచి 10శాతం రిజర్వేషన్లను ముస్లింలకు కల్పించడం అనైతికమని రాజ్యాంగ విరుద్ధమని,ఇది యావత్ బీసీలను మోసం చేయడమేనని ఆరోపించారు. అనధికారిక జీవో నెంబర్ 9ని విడుదల చేసి మరోవైపు కాంగ్రెస్ పార్టీ అభిమాన నాయకునితో హైకోర్టులో రివ్యూ పిటిషన్ వేయించి హైకోర్టు ద్వారా రిజర్వేషన్ల అంశంపై స్టే విధించే తీర్పు తీసుకు రావడం అంతర్గతంగా బీసీలను నమ్మించి మోసం చేయడమే అవుతుందని వారు ఆరోపించారు. గతంలో 10 సంవత్సరాల పాటు పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బీసీల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని రిజర్వేషన్ల బిల్లు గవర్నర్ దగ్గర పెండింగ్లో ఉండగా కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు బిజెపి పార్టీ పైన బురద చల్లడం వారి అవివేకానికి నిదర్శనమని ప్రజలు అన్ని గమనిస్తున్నారని వారు తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలకు ప్రజలు తప్పకుండా బుద్ధిచెబుతారని ఈ సందర్భంగా కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీల నాయకులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్యప్రకాష్ రాపర్తి సంతోష్,అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్,ఓబిసి మోర్చ మండల అధ్యక్షులు రేపాక శంకర్, సీనియర్ నాయకులు చిలివేరి సతీష్ బోయిని నారాయణ,సామల అశోక్, ఎడ్లసాగర్ ఆకుల అరుణ్,బొల్లంపల్లి లక్ష్మణ్ సుంకరి రాకేష్,పార్వతి విష్ణు,వొడ్నాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రామాయంపేట ప్రెస్క్లబ్ ప్రమాణ స్వీకారం..



**రామాయంపేట,అక్టోబర్18 (సూర్యరేఖ)** రామాయంపేట ప్రెస్క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం ఉదయం10గంటలకు మెదక్ రోడ్డులోని శ్రీకర ఫంక్షన్ హాల్లో నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి (టీయూడబ్ల్యూజే) జిల్లా అధ్యక్షుడు శంకర్ దయాల్ ప్రధానఅతిథిగా హాజరవుతున్నారని ప్రెస్క్లబ్ అధ్యక్షుడు మద్దెల సత్యనారాయణ మీడియా సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా (టీయూడబ్ల్యూజే) రామాయంపేట ప్రెస్క్లబ్లో కొత్తగా చేరిన నూతన కార్యవర్గ సభ్యులకు ఘన సత్కార సన్మానం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా కమిటీ సభ్యులు,ప్రముఖ పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు,తదితరులు హాజరుకానున్నారు.

## మణికొండ మున్సిపాలిటీలో పాంప్లేట్ల అందజేత..

**మణికొండ భారత రాష్ట్ర సమితి నాయకులు అందె లక్ష్మణ్ రావు**



**మణికొండ,అక్టోబర్18(సూర్యరేఖ)** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధికి రూ.232 కోట్లు ప్రజా సంక్షేమకార్యక్రమాల ఖర్చు నిమిత్తం స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ బదిలీ చేయడం జరిగిందని మణికొండ భారత రాష్ట్ర సమితి నాయకులు అందె లక్ష్మణ్ రావు అన్నారు.అయితే ఆనిధిని ఎక్కడెక్కడ ఎంతెంత ఖర్చు చేశారో ప్రజలకు తెలియపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు.ఈ మేరకు ఫంప్లేట్ రూపేణ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్,కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో ఏర్పుల శ్రీకాంత్,సంగం శ్రీకాంత్,కిరణ్ యాలాల భాను చందర్ రాజేంద్రప్రసాద్,ఆరీఫ్ మహమ్మద్ సుమనళిని శ్రీధర్ బాబురావు తిరుపతి గోపి,దేవి,అధికారులు లేనందువల్ల మేనేజర్ శ్రీధర్ తో సహా చిన్న పెద్ద అధికారులందరికీ పాంప్లేట్ అందజేశారు.

## అభివృద్ధికి మారుపేరు కేఎల్ఆర్

**జల్ పల్లి,అక్టోబర్18(సూర్యరేఖ)** అభివృద్ధికి మారుపేరు కేఎల్ఆర్ అని మామిడిపల్లి కాంగ్రెస్ నాయకులు లాల్ సతీష్ గౌడ్,ఇందిరమ్మ కమిటీ చైర్మన్ లాల్ విజయ్ గౌడ్,లు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సహకారంతో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మామిడిపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల నుండి వాటర్ ట్యాంక్ వరకు 150 మీటర్ల బీటీ రోడ్డు వేయించారని అందుకు ప్రజల తరఫున,కాంగ్రెస్ నాయకుల తరపున కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మామిడిపల్లి అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సహకారంతో మామిడిపల్లి గ్రామంలో అనేక అభివృద్ధి పనులు జరిగాయని, ఆయనకు మేమెప్పుడూ రుణపడి ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మామిడిపల్లి శ్రీబాలాజీ ఆలయ కమిటీ చైర్మన్ నరేష్ గౌడ్,ఇందిరమ్మ కమిటీ మెంబర్ రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## పొన్నారం గ్రామపంచాయతీలో బోదకాలు సర్వే..



**మందమర్రి,అక్టోబర్18 (సూర్యరేఖ)** బోదకాలు వ్యాధి నిర్మూలనకు మండలంలోని పొన్నారం గ్రామ పంచాయతీలో డాక్టర్ శరత్,డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో ఇంటింటి బోదకాలు సర్వే నిర్వహించారు.శుక్రవారం గ్రామంలో నిర్వహించిన సర్వేలో సూపర్వైజర్ విజయ,జ్యోతి,ల ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు రక్త పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యులు శరత్,రమేష్,లు మాట్లాడుతూ... బోదకాల వ్యాధి నిర్మూలనకు ప్రాథమికంగా సమయానికి పరీక్ష చేయించి సరైన మందులు తీసుకోవడం వల్ల భారమైన సంక్షోభాన్ని నివారించవచ్చని తెలిపారు.వ్యాధికారక దోమలను అరికట్టేందుకు ఇంటి పరిసరాల్లో నీటి నిల్వను తొలగించడం శుభ్రత పాటించడం కీలకం అని అన్నారు.మురుగు నీరు నిల్వ ఉన్న చోట ఇవి ఎక్కువగా ఉంటాయని,ఒక్కో దోమ వేలాది గుడ్లు పెడుతుందని,ఇది రాత్రి సమయంలో కుట్టినప్పుడు బోదకాలు వస్తాయని తెలిపారు.వైద్యుల సమక్షంలో రక్త పరీక్ష చేస్తేనే వ్యాధి నిర్ధారణ అవుతుందని, తరచూ జ్వరం రావడం ఆయాసం శోషనాళాలు పాడైపోయి రక్త ప్రసరణ ఆగి కాళ్ళు,చేతులు వాపు రావడం చర్మంపై పుండ్లు నీరు కారడం,దురద పెట్టడం వరిబీజం,మర్మావయవాలు పాడవడం, గజ్జలు,చంకల్లో బిల్లలు కట్టడం వంటి లక్షణాలు ఉంటే తప్పనిసరిగా చికిత్స చేయించుకోవాలని సూచించారు.యేడాదిన్నర వయసు నుంచి పైబడిన వారు మాత్రలు మింగవచ్చని,యేడాదికోసారి మాత్రలు మింగాలని ఉచిత మాత్రల పంపిణీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్లోరీ,డాక్టర్ల బృందం ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా గౌరవాధ్యక్షులు ఈద లింగయ్య,ఆశ వర్కర్ సుజాత, గ్రామస్తులు పెంచాల రామయ్య దుర్గం లింగయ్య,ముప్పిడి మహేందర్ లింగంపల్లి బానేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హక్కుల కోసం బంద్..రామాయంపేట దద్దరిల్లింది

**బీసీల హక్కుల కోసం బంద్ ఫర్ జస్టిస్..**
**మెదక్ జిల్లాలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బంద్ ఘన విజయం..**
**రామాయంపేటలో పూర్తి బంద్‌కు ప్రజల,వ్యాపార, కుల సంఘాల సమగ్ర మద్దతు..**
**ఎమ్మెల్యే మైనాంపల్లి రోహిత్ రావు బీసీ జేఏసీతో కలిసి రోడ్డుపైకి..**
**బీసీ హక్కుల కోసం పోరాటం తప్పనిసరి జేఏసీ నాయకులు..**









**రామాయంపేట,అక్టోబర్18(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు న్యాయం జరిగే దిశగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా,మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం పిలుపుమేరకు రామాయంపేట పట్టణంలో బంద్ ఫర్ జస్టిస్ కార్యక్రమం శాంతియుతంగా విజయవంతంగా జరిగింది.బీసీల రాజకీయం ఆర్థిక హక్కుల కోసం జరుగుతున్న పోరాటంలో ఈ బంద్ ఒక కీలక ఘట్టంగా నిలిచిందని నాయకులు పేర్కొన్నారు. ఈ బంద్‌కు ప్రజలు, వ్యాపార సమూహాలు వివిధ కుల సంఘాలు అనూహ్యంగా మద్దతు తెలిపాయి. ఉదయం నుంచే రామాయంపేట పట్టణం బంద్ మూడు రూపం దాల్చింది. దుకాణాలు మూతపడి,రవాణా సేవలు ఆగిపోయాయి.ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌కు స్పందించడం గమనార్హం. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే మైనాంపల్లి రోహిత్ రావు,బీసీ జేఏసీ నేతలతో కలిసి రోడ్డుపై వచ్చి బీసీ హక్కుల సాధన కోసం తాను కూడా పోరాటానికి సిద్ధమని స్పష్టం చేశారు.బీసీల ఆత్మగౌరవం కోసం,తగిన రిజర్వేషన్ల కోసం జరుగుతున్న ఈ ఉద్యమానికి అన్ని విధాల మద్దతుగా ఉంటానని తెలిపారు. బంద్ కార్యక్రమంలో జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ పట్నం చంద్రశేఖర్,మెట్టు గంగారం సుంకోజు దామోదర్ చారి పోచ మ్మల గణేష్ ఇతర సంఘాల నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడు తూ... రాష్ట్ర ప్రభుత్వం బీసీలను నిర్లక్ష్యం చేస్తూ వస్తోంది. బీసీల జనాభా శాతం మేరుగా రిజర్వేషన్లు కల్పించకుండా కొనసాగితే, రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ఉధృతమవుతుందని హెచ్చరించారు. అన్ని వర్గాల నుంచి వచ్చిన మద్దతుతో ఈ బంద్ విజయ వంతంగా ముగిసింది. బంద్ ఫర్ జస్టిస్ నినాదంతో జరిగిన ఈ కార్యక్రమం రాబోయే రోజుల్లో బీసీ ఉద్యమానికి మైలురాయిగా నిలవనుంది..

## రాజ్యాంగ సవరణతోనే బీసీ రిజర్వేషన్లు..

**కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపైన పోరాటం నిర్వహించాలి..**
**తెలంగాణ మున్సిపల్ సంఘం (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి**



**రాజేంద్రనగర్, అక్టోబర్18(సూర్యరేఖ)** రాజ్యాంగ సవరణతోనే బీసీ రిజర్వేషన్లు సాధ్యమవుతాయని తెలంగాణ మున్సిపల్ సంఘం (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని,జీవో నెంబర్ 9తీసుకురావడం జరిగిందని,కానీ కొందరు హైకోర్టుకు వెళ్లడంతో స్టే విధించడం జరిగిందన్నారు.రాజ్యాధికారం లోనికి రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.బీసీల జనగణన జరగాల్సిన అవసరం ఉందన్నారు.అప్పుడే బీసీల జనాభా తెలుతుందన్నారు.గతంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం,ఇప్పుడు ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీల కులగనన జరపడం లేదన్నారు.తెలంగాణ రాష్ట్ర శాసనసభలో బీసీలకు 42శాతం అమలు చేయాలని,అన్ని పార్టీలు ఒప్పుకోవడం జరిగిందన్నారు. ఏఒక్క పార్టీ కూడా ఇలా చట్టం చేస్తే సాధ్యం కాదని కూడా చెప్పలేదన్నారు.ప్రతిపక్షంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఇలా చేస్తే కోర్టులు కొట్టు వేస్తాయని చెప్పలేదన్నారు.బీపీ మండల్ కమిషన్ అమలు చేస్తున్న అని చెప్పి,రాజకీయ,విద్య,ఉద్యోగ రంగాల్లో 27 శాతం అమలు చేయడం జరిగిందన్నారు.అప్పుడు సుప్రీంకోర్టు కూడా రిజర్వేషన్లు 50 శాతం కన్నా ఎక్కువ మించలేదని ఒప్పుకున్నారు.తెలంగాణ రాష్ట్రంలో చట్ట ప్రకారం ఆర్డినెన్ ప్రకారం రిజర్వేషన్లు అమలు కావన్నారు.కేంద్ర ప్రభుత్వం మీద పెద్ద ఎత్తున ఒత్తిడి తీసుకువచ్చి రాజ్యాంగ సవరణ చేస్తేనే బీసీలకు రిజర్వేషన్లు అమలు అవుతాయన్నారు.ఈ అంశాన్ని దేశంలోని అన్ని బీసీ వర్గాలు ఆలోచించాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ నాయకులు ఒక విధంగా ఉంటే దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేయకుండా కాలయాపన చేయడం జరుగుతుందన్నారు.బీసీల మీద కపట ప్రేమ ఉపయోగిస్తుందన్నారు.

## జిల్లా వ్యాప్తంగా సంపూర్ణ బంద్..

**నారాయణపేట జిల్లా పరిధిలోని ప్రతి మండలంలో కొనసాగిన బీసీ బంద్..**



**నారాయణపేట,అక్టోబర్18(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లాలోని నియోజకవర్గాలలో అన్ని మండల కేంద్రాలలో ఉదయం 8 గంటల నుండి,సా యంత్రం 3 గంటలవరకు అఖిలపక్ష పార్టీల నాయకుల సమక్షంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన బీసీ రిజర్వేషన్ 42 శాతం కల్పించాలని డిమాండ్ చేస్తూ ప్రశాంతంగా బంద్ పాటించడం జరిగింది.అందులో భాగంగా వ్యాపార సంస్థలు బంద్ లో కొనసాగాయి. అక్కడక్కడ పాక్షికంగా ఆటోలు,జీపులు,రహదారిపై రవాణా వాహనాలు తిరిగాయి.ఈ బంద్ కార్యక్రమంలో అఖిల పక్ష పార్టీల నాయకులు,బీసీ సంఘాలు,యువకులు,విద్యార్థి సంఘాలు,తదితర కులాలకు చెందిన పెద్దలు బందులో కొనసాగి సంపూర్ణంగా మద్దతు తెలిపారు.

# జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

**దీపావళి సామాగ్రి అమ్మే షాపు యజమానులు అన్ని అనుమతులు..**
**జాగ్రత్తలు తీసుకొని,సరసమైన ధరలకే అమ్మాలి..**
**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**




**మెదక్,అక్టోబర్18(సూర్యరేఖ)** మెదక్ జిల్లా ప్రజలకు దీపావళి పండుగను ఆనందంగా సురక్షితంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.దీపావళి పండుగ ఉత్సాహంలో ప్రమాదాలు,అగ్నిప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దీపావళి సామాగ్రి అమ్మేషాప్ యజమానులు అన్ని అనుమతులు జాగ్రత్తలు తీసుకొని,కస్టమర్లకు సరసమైన ధరలకే అమ్మాలన్నారు. పటాకులు కాల్చేటప్పుడు పిల్లలు పెద్దల పర్యవేక్షణలో మాత్రమే పాల్గొనాలన్నారు. ఎర్రబట్టలు సింథటిక్ వస్త్రాలు ధరించకుండా,పత్తి దుస్తులు ధరించడం మంచిదన్నారు.పటాకులు కాల్చే ప్రదేశం సమీపంలో నీరు,ఇసుక, బకెట్ లేదా తడి గుడ్డ వంటివి సిద్ధంగా ఉంచుకోవాలనీ సూచించారు. ప్రభుత్వ అనుమతి పొందిన నాణ్యమైన పటాకులనే వినియోగించాలనీ తెలిపారు. పటాకులు కాల్చేటప్పుడు పెట్రోలు డీజిల్ వంటి దహన పదార్థాల దగ్గర వెళ్లకూడదనీ పర్యావరణహిత పటాకులను ఉపయోగించడం ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చు అని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.అగ్ని ప్రమాదాలు, గాయాలు సంభవించినపుడు వెంటనే సమీప వైద్య కేంద్రాన్ని లేదా అగ్నిమాపక శాఖను సంప్రదించాలనీ సూచించారు.ఏదన్నా అగ్ని ప్రమాదం సంభవిస్తే వెంటనే టోల్ ఫ్రీనెంబర్ 101లేదా 8712699263,కు తెలియజేయాలని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## రిజర్వేషన్లు కల్పిస్తేనే బీసీలకు న్యాయం..

**తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాస్**




**రాజేంద్రనగర్,అక్టోబర్18 (సూర్యరేఖ)** తెలంగాణలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తేనే న్యాయం జరుగుతుందని తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాస్ అన్నారు. రిజర్వేషన్లు కల్పించే వరకు పోరాటం కొనసాగుతుందని విద్యార్థి సంఘం తరపున తెలిపారు. తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సాగుతున్న బీసీ హక్కుల కోసం ఉద్యమం మరో ఘన విజయాన్ని సాధించినట్లు అయ్యిందన్నారు.ఈ సందర్భంగా మీసాల లక్ష్మీనివాస్ మాట్లాడుతూ... బీసీల సాధారణ హక్కులకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని,ఆహక్కుల కాపాడికోసం సంసద్,చట్టసభలలో తక్షణం బిల్ ప్రవేశపెట్టి,ఆ బిల్లును నైంత్ షెడ్యూల్లో చేర్చడం ద్వారా చట్టబద్ధం చేయాలని డిమాండ్ చేశారు.గత కాలంలో బీసీలకు న్యాయం జరగలేదనే నిపుణ సత్యాన్ని పరిగణనలోకి తీసుకుని,ఈ న్యాయం జరగే వరకు విద్యార్థులు,సంఘాల తరపున కొనసాగిస్తామన్నారు.రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాస్ నేతృత్వంలో రాజేంద్రనగర్ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల సమీపంలో జరిగిన భారీ ర్యాలీతో రోడ్డును ఘనంగా బంద్ చేయడం ద్వారా ప్రజాసహమత,విద్యార్థి సంఘాల ఐక్యత ప్రస్ఫుటమైందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజీపేట్ రమేష్ గౌడ్,మంచాల లక్ష్మణ్,మహేందర్ యాదవ్,స్థానిక కళాశాల విద్యార్థులు బీఎస్ఎస్ఓ రాజేంద్రనగర్ మండల సభ్యులు,ఇతర రాష్ట్ర నాయకులు, మద్దతుదారులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల కోసం రామాయంపేట సంపూర్ణ బంద్







**రామాయంపేట,అక్టోబర్18(సూర్యరేఖ)** బీసీ రిజర్వేషన్ 42శాతం సాధన కోసం తెలంగాణ బీసీ జేఏసీ పిలుపు మేరకు మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన బంద్ ఫర్ జస్టిస్ సంపూర్ణంగా విజయవంతమైంది.రామాయంపేట పట్టణంలో బంద్‌కు ప్రజలతో పాటు వివిధ వృత్తి,వ్యాపార కుల సంఘాలు పూర్తి మద్దతు తెలిపాయి.ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,బీసీ రిజర్వేషన్లకు మద్దతు తెలుపుతూ బంద్ విజయానికి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే రాజకీయ నాయకులు చౌదరి సుప్రభాత రావు సరాపు యాదగిరి,పల్లె రామచంద్రంగౌడ్,పల్లె జితేందర్ గౌడ్, వెలుముల సిద్ధరాములు,రాగి రాములు, మాసాయిపేట మల్లేశం,పాతూరి రాజు భూమా కిషన్ రెడ్డి,రెడ్డమైన నరేష్,అల్లాడి వెంకటేష్ వినయ్ సాగర్, జొన్నల భరత్ తదితరులు బంద్ విజయవంతానికి తమ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కుల సంఘం,వాణిజ్య సంఘం యువజన సంఘం సమగ్రంగా పాలుపంచుకోవడంతో మెదక్ జిల్లా బంద్ 100 శాతం విజయవంతంగా ముగిసిందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ పట్నం చంద్రశేఖర్,బీసీ సంఘం గౌరవ అధ్యక్షుడు మెట్టు గంగారం,జిల్లా కోశాధికారి సుంకోజు దామోదర్ చారి, జిల్లా యూత్ అధ్యక్షుడు పోచమ్మల గణేష్, జిల్లా ఉపాధ్యక్షుడు చింతల శేఖర్,ధర్మారం అధ్యక్షుడు పిట్ల శ్రీశైలం అశ్విని శ్రీనివాస్,కుల సంఘ అధ్యక్షులు పుట్టి రాజు మానగల రామకృష్ణయ్య జయరాములు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీసీ సంఘాల ఐక్య కార్యచరణ సమితి ఆధ్వర్యంలో "బంద్ ఫర్ జస్టిస్" విజయవంతం

**పార్లమెంట్లో బిజెపి 42 శాతం బిసి బిల్లును ఆమోదింప చేయాలి..**

**వెల్లువలా రాజకీయ పార్టీ, సంఘాల సంఘీభావం..**

**జనాభా ప్రాతిపాదికన రిజర్వేషన్లు మా'హక్కు'**

**'మేమెంతో మాకంత'న్యాయంగా మావాట సాధించే వరకు ఉద్యమం ఉధృతం..**

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం**







**మందమర్రి,అక్టోబర్18(సూర్యరేఖ)** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనపై హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ బీసీ సంఘాల ఐక్య కార్యచరణ సమితి పిలుపు మేరకు చేపట్టిన "బంద్ ఫర్ జస్టిస్" విజయవంతం అయ్యింది.డిల్లీ పాలకులకు దిమ్మ తిరిగేలా,బీసీల ఆత్మగౌరవ పోరాటానికి చిహ్నంగా శుక్రవారం చేపట్టిన బంద్ కు అన్ని బీసీకుల సంఘాలు, ఎమ్మార్పీఎస్,మాల మహానాడు,కుల సంఘాలు, సకల జనుల మద్దతుతో మందమర్రి మండల కేంద్రంలో విజయవంతం అయ్యింది.ఈ బంద్ కు పూర్తి మద్దతుగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామితో పాటు పట్టణంలోని అన్ని కుల సంఘాలు రాజకీయ పార్టీలు మద్దతు నివ్వగా అన్ని వాణిజ్య సంస్థలు,దుకాణాలు,చిరు వ్యాపారు లు, విద్యాసంస్థలు మూసివేసి స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొని మహాత్మా జ్యోతి రావు పూలే చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ లో కాలినడకన చేపట్టిన ర్యాలీలో వివేక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కట్టుబడి ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కుల గణన చేయించి బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ అసెంబ్లీలో తీర్మానం చేసి బిల్లు ఆమోదం కోసం గవర్నర్ కు, కేంద్ర ప్రభుత్వానికి పంపామని తెలిపారు.బిజెపి కేంద్ర ప్రభుత్వం బిల్లును ఆమోదం తెలపకుండా బీసీ సంఘాల బంద్ కి మద్దతు తెలపడం హాస్యస్పదమని అన్నారు.కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ కి ఆమోదం తెలుపకపోవడంతోనే జీవో 9ని జారీ చేయడం ద్వారా స్థానిక ఎన్నికలలో 42 బిసి రిజర్వేషన్ ని అమలు చేశామని,కానీ కోర్టు స్టే విధించిందని తెలిపారు.బిజెపి మంత్రులు, ఎంపీలు,ఎమ్మెల్యేలు నాయకులు చేతనైతే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పార్లమెంట్లో 42 శాతం బిసి బిల్లును ఆమోదింప చేయాలని అన్నారు.బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలపని బిజెపి నాయకులు తెలంగాణ రాష్ట్రంలో తిరిగే నైతిక హక్కు కోల్పోయారని అన్నారు.అనంతరం పట్టణ అధ్యక్షులు సకినాల శంకర్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిళ్ల శ్రీనివాస్,పట్టణ గౌరవ అధ్యక్షులు పోలు శ్రీనివాస్,పట్టణ యూత్ అధ్యక్షులు ముడారపు శేఖర్,జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల వెంకటేష్,లు మాట్లాడుతూ... జనాభాలో సగభాగానికి పైన 60 శాతం ఉన్న బీసీలకు స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కోసం జీవో 9ద్వారా ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వడంతో బీసీలు రాజకీయంగా ఎదుగుదలను ఓర్వలేని కొంతమంది అగ్రవర్ణాల వ్యక్తులు హైకోర్టు సుప్రీంకోర్టును ఆశ్రయించి బీసీల రాజకీయ ఎదుగుదలకు గండి కొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అందరి సహకారంతో బీసీలకు న్యాయంగా రావాల్సిన 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాడుతామని,స్థానిక సంస్థల ఎన్నికల్లోనే కాకుండా విద్య,ఉద్యోగాలతో పాటు చట్ట సభల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలయ్యే వరకు విశ్రమించమని,తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో బీసీ ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.బీసీ రిజర్వేషన్లు స్థానిక ఎన్నికలకే పరిమితం కాకుండా విద్య,ఉద్యోగాలతో



పాటు చట్ట సభల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించినప్పుడే బీసీ రాజ్యాధికారం సాధ్యమవుతుందని అన్నారు.అనంతరం ప్రధాన మార్కెట్ నుండి ర్యాలీగా వెళ్లి జయ శంకర్ చౌరస్తాలో నిరసన,ధర్నా,మానవహారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన అన్ని వర్గాల ప్రజలకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష రాజకీయ పార్టీలు,బీసీ కుల సంఘం, ఎమ్మార్పీఎస్,మాల మహానాడు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అతవాలే) నాయకులు,మండల అధ్యక్షులు కుదిరే అంజయ్య ప్రధాన కార్యదర్శి బత్తుల సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బేర వేణుగోపాల్, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు రాయబారపు కిరణ్, తడిగొప్పుల రవిరాజా,మడ్డి వేణుగోపాల్ గౌడ్, పారుపల్లి శివరామకృష్ణ,జమాల్పురి నర్సోజి దేవరనేని ప్రభాకర్ శ్రావణ్,కడలి శ్రీనివాస్ ఎండీ కలీం తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారంలో బిసి బంద్..

**బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో రాస్తారోకో..**



**కొల్చారం,అక్టోబర్18(సూర్యరేఖ)** 42 శాతం బీసీలకు వెంటనే అమలు చేయాలని మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారం మెదక్ - హైదరాబాద్ ప్రధాన రహదారిపై కొల్చారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గౌరీశంకర్ గుప్తా ఆధ్వర్యంలో బిసి బంద్ నిరసనగా శనివారం మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బీసీ బిడ్డల ఓట్లు దండుకొని గద్దెనెక్కి బీసీలకు అన్యాయం చేయడం ఎంతవరకు సమంజసం అని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు.మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయాల్సిన పథకాలు ఎంత వరకు అమలు చేయాలని ప్రశ్నించారు.బీసీలకు ఎలక్షన్లో ఐదు లక్ష కోట్ల రూపాయల ఇస్తానని చెప్పి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి,స్థానికల ఎన్నికల్లోనే 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడం కాదు,బీసీలకు అన్ని విధాల ప్రభుత్వ పథకాలు కూడా అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం బీసీ రిజర్వేషన్లు కాకుండా అన్ని విధాల బీసీలకు అన్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని వారన్నారు.బీసీ బందు నిరసనగా 42శాతం కాకుండా అన్ని పథకాలు అమలు చేయాలని కొల్చారం తహసిల్దార్ చారికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గౌరీశంకర్ గుప్తా,కొల్చారం మండల యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు,రంగంపేట సొసైటీ చైర్మన్ అరిగే రమేష్ కుమార్,సీనియర్ నాయకులు చిట్యాల యాదయ్య,శ్రీధర్ గౌడ్,కిష్టాపూర్ మాజీ సర్పంచ్ గోదావరి,వరిగుంతం సొసైటీ చైర్మన్ చిన్నారావు ప్రభాకర్,ముత్యం ప్రవీణ్ కుమార్,కరెంటు రాజా గౌడ్, బాబాగౌడ్,కాశీనాథ్,వేమారెడ్డి,కొల్చారం మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో బీసీ బంద్ ప్రశాంతం..

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ డిమాండ్ ప్రజల్లో చర్చ ముదురుతోంది..**





**బెల్లంపల్లి,అక్టోబర్18(సూర్యరేఖ)** తెలంగాణలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలన్న డిమాండ్ రోజు రోజుకూ వేడెక్కుతోంది. ఈ నేపథ్యంలో బెల్లంపల్లి సహా జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో విస్తృత చర్చనడుస్తోంది.బీసీ రిజర్వేషన్ విషయంలో బీజేపీ,కాంగ్రెస్ రెండు పార్టీలు బహిరంగంగా బీసీలకు అనుకూలంగా తమ వైఖరిని ప్రకటించాయి. అయినప్పటికీ రిజర్వేషన్ అమలు దిశగా స్పష్టమైన నిర్ణయం తీసుకోకుండా ఆలస్యం జరుగుతుండటంపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ప్రజలు ఒకే మాట చెబుతున్నారు..**

"రెండు పెద్ద పార్టీలు బీసీలకు మద్దతు ఇస్తే,మరి అడ్డుపడుతున్నది ఎవరు?"అనే ప్రశ్న ఇప్పుడు ప్రతి వాడి నోట వినిపిస్తోంది.బీసీ సమాజం ఆశించిన న్యాయం ఎందుకు అమలు కావడంలేదనే అంశంపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.ప్రజల అభిప్రాయం ప్రకారం,బీసీలకు న్యాయం జరగాలంటే రాజకీయ పార్టీలు మాటల్లో కాదు,కర్మల్లో చూపించాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ రిజర్వేషన్ అంశం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది.

## వలిమా సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పి.కార్తీక్ రెడ్డి



**రాజేంద్రనగర్,అక్టోబర్18(సూర్యరేఖ)** బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మహమ్మద్ సలీం వలిమా డిన్నర్ కార్యక్రమంలో రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పి.కార్తీక్ రెడ్డి బీఆర్ఎస్ ముఖ్యనాయకులు మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ తో కలిసి పాల్గొన్నారు.వలిమా సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలి





**అఖిలపక్ష నేతల డిమాండ్**

**తెలంగాణ ఉద్యమం లాగా బీసీ ఉద్యమం చేస్తాం:**

**ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్ లో బీసీ రిజర్వేషన్ల బంద్ సంపూర్ణం..**



**రాజేంద్రనగర్,అక్టోబర్18(సూర్యరేఖ)**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు కల్పించాలని తెలంగాణ బీసీ సంఘాల ఐక్యవేదిక పిలుపుమేరకు రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో శనివారం నిర్వహించిన బంద్ సంపూర్ణంగా విజయవంతమైంది.అన్ని పార్టీలు బందులో పాల్గొన్నాయి.ఉదయం నుంచే ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి.అఖిలపక్ష నాయకులు,బీసీ సంఘాల నాయకులు బంద్‌ను విజయవంతం చేసేందుకు వ్యాపార,వాణిజ్య సంస్థలను మూసివేయించారు.విద్యా సంస్థలను స్వచ్ఛందంగా మూసివేశారు.చిరు వ్యాపారస్తులతో పాటు అన్ని వర్గాల ప్రజలు సంపూర్ణంగా పాల్గొన్నారు.బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఆరాంఘర్ బెంగళూరు జాతీయ రహదారిపై స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ బైటాయించి దిబ్బంధం చేశారు.బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కేటాయిస్తూ జారీ చేసిన జీఓ నంబర్ 9ని సుప్రీంకోర్టు,హైకోర్టు కొట్టివేయడం ప్రజా వ్యతిరేకమని,అభివృద్ధి నిరోధకమని,వెనుకబడిన వర్గాలను ఇంకా వెనక్కి నెట్టేసేదిగా ఉన్న ఈ తీర్పులను తీవ్రంగా నిరసిస్తున్నట్లు తెలిపారు. 42శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేవరకు ఉద్యమాలు ఆపేది లేదన్నారు.బిసి రిజర్వేషన్లు సాధించుకునేందుకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే మరో ఉద్యమం చేస్తామన్నారు.42 శాతం బీసీ రిజర్వేషన్ కొరకు భవిష్యత్తులో చేయబోయే పోరాటాలకు ప్రజలు ప్రజా సంఘాలు అన్ని రాజకీయ పార్టీలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.బీసీ రిజర్వేషన్ కోసం పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్,మ్యాడం రామేశ్వర్ రావు,మల్లేష్ యాదవ్, అడికె రాజు కృష్ణమాచారి, జంగయ్య సత్యనారాయణముదిరాజ్ కొమురయ్య, వెంకటేష్ యాదయ్య మహేందర్ అర్జున్,శ్రీనివాస్, బండారి శంకర్ గణేష్,బోయ రమేష్,అప్పారెడ్డి ముకేష్,బాస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మల్లాపూర్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బంద్ విజయవంతం







**ఉప్పల్,అక్టోబర్18(సూర్యరేఖ)** వెనుకబడిన వర్గాలకు 42శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో కల్పించాలని కోరుతూ,బీసీ జేఏసీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర బంద్ సందర్భంగా శనివారం మల్లాపూర్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బంద్ విజయవంతమైంది. మల్లాపూర్ ఎలిఫెంట్ బ్రిడ్జి వద్ద బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు. అంతకు ముందు మల్లాపూర్ ప్రధాన రహదారిపై తెరిచి ఉన్న దుకాణ సముదాయాలను మూసి వేయించారు.ఈ సందర్భంగా మల్లాపూర్ బీసీ జేఏసీ నాయకులు కేశవరం ఆంజనేయులు మాట్లాడుతూ జనాభాలో సగభాగానికి పైన 60 శాతం ఉన్న బీసీలకు స్థానిక సంస్థ ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు కోసం జీవో 9 ద్వారా ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వడంతో బీసీలు రాజకీయంగా ఎదుగుదలను ఓర్వలేని కొంత మంది అగ్రవర్ణాల వ్యక్తులు హైకోర్టు సుప్రీం కోర్టును ఆశ్రయించి బీసీల రాజకీయ ఎదుగుదలకు గండి కొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందరి సహకారంతో బీసీలకు న్యాయంగా రావాల్సిన 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాడుతామని, స్థానిక సంస్థల ఎన్నికల్లోనే కాకుండా విద్య, ఉద్యోగాలతో పాటు చట్ట సభల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలయ్యే వరకు విశ్రమించమని, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో బీసీ ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.బీసీ రిజర్వేషన్లు స్థానిక ఎన్నికలకే పరిమితం కాకుండా విద్య, ఉద్యోగాలతో పాటు చట్ట సభల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినప్పుడే బీసీ రాజ్యాధికారం సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ బీసీ జేఏసీ నాయకులు కేశవరం ఆంజనేయులు వాసుగౌడ్,అల్లాడి కృష్ణ, సాయిగౌడ్,హమాలీ శ్రీను,చేగుల్లా మల్లేష్,రాపోలు సతీష్, కుర్మయ్య,సనాల రవి,కిట్టు,తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పత్తి విక్రయాలను కపాస్ కిసాన్ యాప్ ద్వారా నిర్వహించాలి





**చెన్నూరు ఏడిఏ బానోత్ ప్రసాద్**

**మందమర్రి,అక్టోబర్18(సూర్యరేఖ)** కపాస్ కిసాన్ యాప్ పత్తి రైతులకు పారదర్శకంగా, సులభంగా పత్తి విక్రయాలను నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం రూపొందించిన డిజిటల్ యాప్ ద్వారా రైతులు తమ పంటను సీసీఐ కొనుగోలు కేంద్రాలకు నేరుగా విక్రయించి కనీస మద్దతు ధర పొందవచ్చని వ్యవసాయశాఖ చెన్నూరు ఏడిఏ బానోత్ ప్రసాద్ రైతులకు సూచించారు.శనివారం కపాస్ కిసాన్ యాప్ పై మండలంలోని అందుగులపేట,సారంగపల్లి గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కపాస్ కిసాన్ యాప్ రైతులకు మధ్యవర్తుల అవసరం లేకుండా పత్తి అమ్మకాల ప్రక్రియను డిజిటల్‌గా నిర్వహించే అవకాశం ఇస్తుందనీ,ఇందులో స్లాట్ బుకింగ్, పేమెంట్ ట్రాకింగ్,పంట వివరాల నమోదు వంటి సదుపాయాలు వున్నాయని,యాప్ ద్వారా రైతులు తమ చెల్లింపుస్థితి,అమ్మకాల వివరాలు తెలుసుకోవచ్చుని తెలిపారు.ఈ యాప్ ప్లేస్టోర్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చుని తద్వారా ఈయాప్ లో ఫార్మర్ రిజిస్ట్రేషన్,స్లాట్ బుకింగ్,నిజ అమ్మకము అను మూడు దశల్లో ఈయాప్ ను ఉపయోగించుకోవాలన్నారు.మొదటి దశ అయిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ వ్యవసాయశాఖ క్రాప్ బుకింగ్లో పంటల వివరాలు నమోదు చేయుట ద్వారా పూర్తి అయిందన్నారు.రెండో దశ అయిన స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్లేస్టోర్ ద్వారా ఈయాప్ డౌన్లోడ్ చేసుకొని సమయం,తేదీ స్లాట్ బుక్ చేసుకొని మండల పరిధిలోని రైతులకు కేటాయించబడిన సిసిఐ కేంద్రాలలో పత్తి అమ్మకము చేయవచ్చునని అవగాహన కల్పించారు.ఈ స్లాట్ బుకింగ్ సమయంలో రైతులు పట్టాదారు పాసు పుస్తకంతో లింకు ఉన్న మొబైల్ నెంబర్ కి ఓటిపి వస్తుందని, ఇట్టి ఓటిపి నమోదు చేయడం ద్వారా స్లాట్ బుక్ అవుతుందని సూచించారు.రైతులు పట్టాదారు పాసుపుస్తకంతో లింకు ఉన్న మొబైల్ నెంబర్లలో మార్పులు చేర్పులు ఉన్నట్లయితే వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద ఏఈఓ లాగర్ ఆప్ యందు మార్పులు చేర్పులకు అవకాశం ఉందని,కావున ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా వరికోతలను పూర్తిగా ఆరిన తర్వాత వరి కోతలను చేపట్టాలని,హార్వెస్టర్ బ్లోయర్ ఆన్ చేయాలని,పంక వేగం18 నుంచి 20ఆర్ పియం మధ్య ఉంచాలని,ఈ విధంగా చేయడం ద్వారా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావడానికి అవకాశం కలుగుతుందని, తద్వారా కొనుగోలులో ఎటువంటి ఇబ్బందులు ఉండవని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి.కిరణ్మయి వ్యవసాయ విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి ఏఈఓ సైండ్ల కనకరాజు,ఆయా గ్రామాల రైతులు రాచకొండ కమల మనోహర్ రావు,ఫిరోజ్,బండి మహేందర్, కాసర్ల ప్రశాంత్,మహేందర్,గుడి మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ శిక్షణను సద్వినియోగం చేసుకుని ప్రాణాలను కాపాడాలి

**నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్..**

**ప్రాణ రక్షణలో సిపిఆర్ ప్రాముఖ్యత పోలీస్ సిబ్బందికి అవగాహన..**

**నారాయణపేట,అక్టోబర్18(సూర్యరేఖ)** పోలీసు సిబ్బంది ఎల్లప్పుడు ప్రజలతో ప్రత్యక్షంగా పనిచేస్తారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించడానికి ప్రాథమిక సిపిఆర్ పద్ధతులు తెలుసుకోవడం ఎంతో అవసరం అని శిక్షణను సద్వినియోగం చేసుకొని మరింత సమర్థవంతంగా గుండెపోటు బారిన పడిన వ్యక్తులను ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పోలీసులకు సూచించారు.ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో లైఫ్ సేవర్ అసోసియేషన్ ఢిల్లీ వైద్య నిపుణులు డాక్టర్ రాకేష్ సిపిఆర్ చేయు విధానం పై ప్రాక్టికల్ గా జిల్లా పోలీసులకు అవగాహన కల్పించి వివరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...సిపిఆర్ అనేది అత్యవసర సమయంలో హాస్పిటల్ కి వెళ్ళే లోపు హార్ట్ ప్రాబ్లమ్ ఉన్న,ఊపిరి పీల్చుకోవడానికి ఇబ్బందిగా ఉన్న వారికి సిపిఆర్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.సిపిఆర్ నేర్చుకోవడం పోలీసులకు చాలా ఉపయోగపడుతుందని,ఎప్పుడు ఎక్కడ ఏవిధంగా ఉపయోగపడుతుందో చెప్పలేమని నిత్యం పోలీస్ అధికారులు సిబ్బంది విధులు నిర్వర్తిస్తుంటారని, ఎక్కడైనా ఆపదవస్తే వెంటనే వెళ్ళేది పోలీసులు తర్వాత (108)డాక్టర్లని కావున ప్రతి ఒక్కరు సిపిఆర్ నేర్చుకుంటే తప్పకుండా ఒక ప్రాణాన్నికాపాడిన వాలం అవుతామని సూచించారు. నారాయణపేట జిల్లాలో హార్ట్ ఎటాక్ తో ప్రాణాలు పోకుండా చూడాలని,కావున సిపిఆర్ ప్రతి ఒక్కరు నేర్చుకుని పక్కవారికి నేర్పించాలని సూచించారు.అనంతరం డాక్టర్ రాకేష్ సిపిఆర్ అనేది ఛాతీ కుదింపులతో కూడిన అత్యవసర ప్రక్రియ,ఇది తరచుగా కృత్రిమ వెంటిలేషన్‌తో కలిపి లేదా నోటి నుండి,నోటిని మాన్యువల్‌గా చెక్కుచెదరకుండా మెదడు పని తీరును మాన్యువల్‌గా కాపాడే ప్రయత్నంలో ఆకస్మిక రక్త




ప్రసరణ,శ్వాసను పునరుద్ధరించడానికి తదుపరి చర్యలు తీసుకోబడుతుందనీ అందరికీ చూపించారు.శిక్షణలో ఎవరైనా వ్యక్తి అపస్మారక స్థితిలో కింద పడిపోయినప్పుడు. అతనికి చాలా మంది ఉద్యోగులకు సిపిఆర్ ఎలా చేయాలో అనేదానిపై బొమ్మల ద్వారా చేసిచూపించారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ ఓ జయచంద్ర మోహన్ స్టాఫ్ విజయ్ కుమార్,ఆర్ఐ నరసింహ, ఎస్సైలు నరేష్,పురుషోత్తం,శివశంకర్ మద్దయ్య శ్వేత, శిరీష,జిల్లా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## సాక్షి ఎడిటర్ పై దాడి బాధకరం..

**దాడిని ఖండించిన వైయస్సార్ పార్టీ జిల్లా నాయకులు**



**అందోల్,అక్టోబర్18 (సూర్యరేఖ)**సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డిపై ప్రభుత్వం పోలీసుల దాడులను వైస్సార్ సిపి ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ రాష్ట్ర నాయకులు డప్పు రాజు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యాన్ని, పత్రికారంగ స్వేచ్ఛను గౌరవించే వ్యక్తులుగా సాక్షి దిన పత్రిక ఎడిటర్ ధనుంజయరెడ్డి,గత కొన్ని రోజులుగా సాక్షి కార్యాలయాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కావాలని పోలీసులను పంపి హల్‌చల్ చేయడం,సిబ్బందిని ప్రశ్నించడం,నోటీసులు ఇవ్వడం,మీడియా ప్రతినిధులను భయపెట్టడం వంటి చర్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు.ఒక వార్త ప్రచురించిందని మీడియా సంస్థపై ఒత్తిడి తేవడం అనేది సత్యాన్ని అణగదొక్కే కుట్ర అని అన్నారు.సాక్షి దినపత్రిక ఎన్నేళ్లుగా రైతుల సమస్యలు,కార్మికుల వేదన,ప్రజల సమస్యలను బహిర్గతం చేస్తూ వచ్చిందన్నారు. అటువంటి పత్రికపై దాడి జరగడం దారుణమన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ దాడులపై విచారణ జరిపి,బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలన్నారు.పత్రికారంగ రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలన్నారు.సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి భయపడాల్సిన అవసరంలేదని సత్యం ఎప్పటికీ ఓడిపోదన్నారు.ప్రజల మద్దతు మీ వెంటే ఉందన్నారు. మేము ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మీడియా స్వేచ్ఛ కాపాడటానికి అందరం ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు

## ఇదేనా ప్రజా పాలన అంటే..

**నెలల తరబడి పొంగుతున్న డ్రైనేజీ..**
**శ్రీరామ కాలనీ పారిశుద్ధ్యంపై**
**ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం**



**జల్ పల్లి,అక్టోబర్18(సూర్యరేఖ)** ప్రజల సమస్యలు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం పేరుకే ప్రజా పాలన నిర్వహించిందని,నెలల తరబడి డ్రైనేజీ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడడం,ఇదేనా ప్రజా పాలన అంటే అని మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామకాలనీ 20వ వార్డులో గత కొన్ని నెలలుగా డ్రైనేజీ సమస్యతో స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శనివారం స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి శ్రీరామ కాలనీలో పర్యటించారు.నెలల తరబడి డ్రైనేజీ సమస్య పరిష్కారం కాకపోవడంతో మున్సిపల్ అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజల సమస్యలు, వారి సంక్షేమమే ప్రథమ కర్తవ్యం అని,వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలనలో పారిశుద్ధ్యం పడకేసిందని,జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో గత కొన్ని నెలలుగా డ్రైనేజీ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే సమస్యను ఎందుకు పరిష్కరించలేదని అధికారులను ప్రశ్నించారు.వెంటనే శ్రీరామకాలనీ 20వ వార్డులో ఉన్న అవుట్లెట్ సమస్యను పరిష్కరించి,రోడ్లకు డిపిఆర్ రెడీ చేయాలని ఆదేశించారు.భవిష్యత్తులో ఎలాంటి సమస్య రాకుండా చూడాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ కోఆప్షన్ సభ్యులు సూరెడ్డి కృష్ణారెడ్డి,జల్ పల్లి మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామేద్,బీసీ సెల్ అధ్యక్షులు ఉస్కేమూరి నిరంజన్,యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల అర్జున్,మాజీ ఎంపీటీసీ దూడల శ్రీనివాస్ గౌడ్,సోషల్ మీడియా ఇన్చార్జ్ సయ్యద్ అజ్జు,సీనియర్ నాయకులు నవపేట్ ఆంజనేయులు, మతిన్, సిద్దు,సాదిక్, షేక్ మొహమ్మద్,ఆరిఫ్,మక్దూం పటేల్,అజీమ్ ఖాన్,ఫైసల్ ఖాన్,సలీం,వాసుబాబు, గణేష్ ముదిరాజ్,మహిళ ఉపాధ్యక్షురాలు కర్నాటి పద్మ,స్థానిక ప్రజలు సత్యమ్మ,లక్ష్మి,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీసుల అవగాహనా కార్యక్రమం

**సికింద్రాబాద్ :** పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం ను పురస్కరించుకోని ప్రత్యేక అవగహన కార్యక్రమం ను ట్రాఫిక్ పోలీసులు నిర్వహించారు.ట్రాఫిక్ నియమ నిబంధనలు,వాటిని పాటించకపోతే విదించె చాలన్ల తో పాటు,ట్రాఫిక్ విభాగంలో ఉపయోగించే పరికరాల పై ప్రత్యేక అవగహన కార్యక్రమంను సికింద్రాబాద్ బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్ స్ట్యూట్ లో నిర్వహించారు..వందలాది మందిగా విద్యార్థిని విద్యార్థులు ఈ అవగహన కార్యక్రమంలో పాల్గొనగా..ట్రాఫిక్ సిబ్బంది వారు వినియోగించే వాహనలు,ట్రాఫిక్ లెజర్ కెమెరాలు ,బాడి కెమెరాలతో పాటు చాలన్ జనరేట్ అయ్యే విధానం నుతెలియజేప్పారు.

## వాసన్ ఆసుపత్రిలో ప్రత్యేక డ్రైవ్

**సికింద్రాబాద్ :** దీపావళి పండుగ అంటేనే టపాసుల మోత..అందులోనూ చిన్నారులు, పిల్లలు దీపావళి వేళ వివిద రకాల టపాసులు పేలుస్తూ సందడిగా జరుపుకుంటారు. అదే సమయంలో జాగ్రత్తలు పాటించక కళ్లలో నిప్పురవ్వలు పడి చిన్నారులు, గాయాలపాలవుతుంటారు. దీపావళి పండుగ నేపథ్యంలో టపాసులు పేల్చే క్రమంలో 15 ఏళ్ల లోపు చిన్నారులకు కళ్లలో నిప్పురవ్వలు పడి గాయాలైతే ఉచితంగా కంటి చికిత్స అందించేందుకు ముందుకొచ్చి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు సికింద్రాబాద్ వాసన్ కంటి ఆస్పత్రి వైద్యులు ఆశిష్ తెలిపారు. ఈనెల 15 నుండి 24 వరకు ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి చిన్నారులకు చికిత్స అందించనున్నట్లు తెలిపారు.

## ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఇచ్చిన యామీ గౌతమ్



బాలీవుడ్ బ్యూటీ యామీ గౌతమ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'హక్'. 1985లో జరిగిన షాబానో కేసు ఆధారంగా తెరకెక్కుతోన్న ఈ సినిమా.. ఫుల్ కోర్టు డ్రామాగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నది. యామీ గౌతమ్, ఇమ్రాన్ హష్మీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న దీనికి.. 'రాణా నాయుడు' అండ్ 'ది ట్రయల్' ఫేమ్ డైరెక్టర్ సుపర్ణ్ వర్మ దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా 'హక్' రిలీజ్ డేట్ ప్రకటించింది యామీ గౌతమ్. 'ఆమె తన హక్కుల కోసం పోరాడుతుంది..అతను తన నమ్మకాలను కాపాడుకుంటాడు.. ఈ నవంబర్ 7న హక్ సినిమా థియేటర్లలో విడుదలవుతోంది' అంటూ ఓ పోస్టర్ షేర్ చేసింది. ఇందులో యామీ కోర్టు రూమ్‌లో ఉండగా.. తన ఎదురుగా న్యాయమూర్తులు ఉన్నారు. కాగా.. ఈ చిత్రం నుంచి ఇటీవల వచ్చిన టీజర్‌కు మంచి స్పందన లభించింది. ఇందులో 'నేను కేవలం ముస్లిం మహిళను కాదు.. హిందూస్థాన్‌కు చెందిన ముస్లిం మహిళను. నేను ఈ దేశానికి చెందినదానిని.. అందుకే చట్టం ఈ దేశంలోని మిగిలిన వ్యక్తులతో ఎలా వ్యవహరిస్తుందో అలాగే నన్ను కూడా చూడాలి' వంటి డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీని పెంచాయి.




## పంచాయతీ కార్యదర్శిగా నటుడు శివాజీ..





వెబ్ సిరీస్‌తో రీ ఎంట్రీ ఇచ్చిన ఒకప్పటి హీరో శివాజీ.. ప్రస్తుతం వరుస సినిమాలు చేస్తూ సందడి చేస్తున్నాడు. ఇక ఇటీవల కోర్టుతో బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకోగా..ప్రజెంట్ నిర్మాతగా మారి మరో చిత్రానికి సిద్ధం అయ్యాడు. క్రైమ్ కామెడీ థ్రిల్లర్ బ్యాక్ డ్రాప్‌లో రూపొందబోతున్న ఈ చిత్రంలో.. శివాజీ హీరోగా నటిస్తుండగా.. సీనియర్ బ్యూటీ లయ హీరోయిన్‌గా నటిస్తుంది. ఇప్పటికే ఈ సినిమాపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రాగా.. పూజాకార్యక్రమాలు కూడా పూర్తి చేసుకుంది. ఎస్ఎస్ఎస్ ప్రొడక్షన్ నంబర్.2గా తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి సుధీర్ శ్రీరామ్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఇదిలా ఉంటే.. తాజాగా ఇందులో నుంచి మరో అప్డేట్ వచ్చింది. శ్రీ శివాజీ ప్రొడక్షన్స్‌తో కలిసి ఈటీవీ విన్ కూడా ఇందులో నిర్మాణంలో భాగం అయినట్లు తెలుపుతూ.. శివాజీ పాత్రను రివీల్ చేశారు. 'నిజాయితీకి ప్రతిరూపం.. నటుడు శివాజీ పంచాయతీ కార్యదర్శి శ్రీరామ్‌గా రాబోతున్నాడు.. ఈటీవి విన్ అండ్ శివాజీల కాంబోలో మరో అందమైన మ్యాజిక్ కథ రూపొందుతోంది' అని తెలిపారు. అలాగే.. త్వరలో టైటిల్ అనౌన్స్‌మెంట్ ఉండనున్నట్లు పేర్కొన్నారు.

## 'డ్యూడ్' ఫస్ట్ డే కలెక్షన్స్.. ప్రదీప్ కెరీర్‌లోనే రికార్డ్

డ్యూడ్ సినిమాతో తమిళ నటుడు ప్రదీప్ రంగనాథన్ రికార్డ్ క్రియేట్ చేశాడు. ఈ మూవీ తొలిరోజు బాక్సాఫీస్ వద్ద కుమ్మేసింది. ఫస్ట్ డే నాడు లవ్ టుడే, రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ సినిమాల కలెక్షన్స్ కంటే డ్యూడ్ ఎక్కువే కొల్లగొట్టాడు. అక్టోబర్ 17న విడుదలైన ఈ చిత్రాన్ని నూతన దర్శకుడు కీర్తిశ్వరన్ తెరకెక్కించాడు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. ఇందులో మితా బైజు, శరత్ కుమార్, రోహిణి,హృదు హరూన్,నేహా శెట్టి తదితరులు నటించారు. ప్రదీప్ గత రెండు చిత్రాలు భారీ విజయం అందుకోవడంతో డ్యూడ్ మూవీకి బాగానే కలిసొచ్చింది. తొలిరోజే డ్యూడ్ దుమ్ములేపాడు. ప్రపంచవ్యాప్తంగా రూ. 22 కోట్ల గ్రాస్ కలెక్షన్స్‌తో సత్తా చాటాడు. ప్రదీప్ రంగనాథ్ కెరీర్‌లోనే మొదటిరోజు అత్యధిక కలెక్షన్స్ సాధించిన చిత్రంగా డ్యూడ్ రికార్డ్ క్రియేట్ చేసింది. ప్రదీప్ గత చిత్రం రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ ఫస్ట్ డే రూ. 14 కోట్లు మాత్రమే రాబట్టింది. అయితే, ఆ సినిమా విజయం ఇప్పుడు ప్రదీప్‌కు బాగా కలిసొచ్చింది. ఆపై ఈ మూవీకి మొదటి రోజు కంటే రెండో రోజు బుకింగ్స్ బాగున్నాయని సమాచారం. దీపావళి సెలవు కూడా ఉండటంతో డ్యూడ్ బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ మార్క్‌ను చేరుకోవచ్చని తెలుస్తోంది. సినిమా విడుదల కంటే ముందే సోషల్‌మీడియాలో ఈ మూవీకి బజ్ క్రియేట్ అయింది. ఆపై యూత్‌కు బాగా కనెక్ట్ కావడంతో థియేటర్స్ కూడా హౌస్‌ఫుల్ అవుతున్నాయి. తమిళనాడు కంటే తెలుగు రాష్ట్రాల్లోనే డ్యూడ్ చిత్రానికి ఎక్కువ కలెక్షన్స్ వచ్చినట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. అయితే, డ్యూడ్ యూనిట్ నేడు అభిమానులను కలవనుంది. హైదరాబాద్‌లోని మల్లిఖార్జున థియేటర్ వద్దకు సాయంత్రం 6:30 షో టైమ్‌లో రానున్నారు. అక్కడి నుంచి మైత్రీ విమల్ థియేటర్‌కు రాత్రి 10:20గంటల షో టైమ్‌లో చేరుకుంటారు.

## శంబాల ప్రపంచంలోకి వెళ్లే టైం ఫిక్స్.. రిలీజ్ డేట్ ప్రకటించిన ఆది సాయికుమార్




హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా కొత్తదనంతో కూడిన సినిమాలు చేయడంలో ముందుండే యాక్టర్లలో ఒకరు టాలీవుడ్ యాక్టర్ ఆదిసాయికుమార్ ఈ క్రేజీ యాక్టర్ నటిస్తోన్న చిత్రం శంబాల ఈ చిత్రానికిఏ యాడ్ ఇన్ఫినిటీ ఫేం యుగంధర్ ముని దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఆది సాయికుమార్ శంబాల ఫస్ట్ లుక్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. మంటల మధ్యలో నుంచి సైకిల్‌పై వస్తున్న ఆది లుక్ సోషల్ మీడియాలో క్యూరియాసిటీ పెంచుతూ.. సినిమాపై హైప్ పెంచేస్తుంది. తాజాగా మేకర్స్ విడుదల తేదీని ప్రకటించారు. మిస్టికల్ వరల్డ్ లోకి క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న తీసుకెళ్లబోతున్నాం. సూపర్ న్యాచురల్ థ్రిల్స్, ఇలాంటి ప్రపంచాన్ని నిర్మించడం తొలిసారి%ా% స్టన్నింగ్ విజువల్స్, ఇంటెన్స్ స్టోరీ టెల్లింగ్, వీఎఫ్ఎక్స్ పార్ట్‌తో భారీగా స్థాయిలో రాబోతున్నాం.. అంటూ ట్వీట్ చేశారు మేకర్స్. ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్‌లో పొలంలో వింత ఆకారంలో ఉన్న దిష్టిబొమ్మ.. మరోవైపు ఆకాశం నుంచి భూమివైపు వస్తున్న నిప్పు కణం చూడొచ్చు. అనుమానాస్పద ప్రపంచం.. అంటూ ఆది సాయికుమార్ సరికొత్త పాయింట్‌తో శంబాల చేస్తున్నట్టు హింట్ ఇచ్చేస్తుంది. ఈ మూవీలో అర్చనా అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్, అన్నభీమోజు, మహిధర్ రెడ్డి భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ రాబోతున్న ఈ మూవీలో ఆది జియో సైంటిస్ట్‌గా కనిపించనున్నాడు. ఈ మూవీకి శ్రీమ్ మద్దూరి సంగీతం అందిస్తున్నారు.



## మరో సినిమా ఆఫర్ రిజెక్ట్ చేసిన కృతి శెట్టి

ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన అనతికాలంలోనే ఫుల్ క్రేజ్ తెచ్చుకుంది కృతి శెట్టి. డెబ్యూ మూవీ ఉప్పెనతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న ఈ ముద్దుగుమ్మ. రీసెంట్‌గా కోలీవుడ్ ఎంట్రీ కూడా ఇచ్చేసింది. ఇక రీసెంట్‌గా బాలీవుడ్‌లో కూడా ఓ ఆఫర్ రావడంతో.. అక్కడ ఎంట్రీకి రంగం సిద్ధం చేసుకుంది. బాలీవుడ్ సీనియర్ నటుడు గోవింద కుమారుడు యశ్వర్ధన్ అహూజా డెబ్యూ మూవీతోనే కృతి బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వనుందని, దీనికి సాజిద్ ఖాన్ దర్శకత్వం చేస్తారంటూ వార్తలు వినిపించాయి. ప్రముఖ బాలీవుడ్ నిర్మాణ సంస్థ జీ స్టూడియోస్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. ప్రస్తుతం స్క్రిప్ట్ పనులు జరుగుతున్నాయని, త్వరలోనే అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రానుందని టాక్ వచ్చింది. అయితే ఏమైందో ఏమో కానీ.. యశ్వర్ధన్ అహూజా సరసన నటించాల్సిన మూవీ నుంచి హీరోయిన్‌గా కృతి శెట్టి తప్పుకున్నట్లు తెలుస్తోంది. నిజానికి, గతంలో కూడా కృతి 'బేబీ' హిందీ రీమేక్‌లో హీరోయిన్‌గా దాదాపు ఖరారైంది, కానీ కొన్ని కారణాల వల్ల ఆ ప్రాజెక్టు ఆగిపోయింది. ఇప్పుడు మరోసారి ఆమె బాలీవుడ్ మూవీ నుంచి తప్పుకోవడంతో.. కృతికి బాలీవుడ్ సెట్ కాదు కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్లు.

## రూ.150 కోట్ల యాడ్‌లో రణ్‌వీర్ సింగ్, శ్రీలీల.. 'ఏజెంట్ చింగ్ అటాక్' ట్రైలర్ విడుదల




బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ మరియు టాలీవుడ్ సెన్సేషన్ శ్రీలీల కలిసి నటించిన ఒక భారీ యాడ్ ఫిల్మ్ టీజర్ తాజాగా విడుదలైంది. ఈ యాడ్ దాదాపు రూ. 150 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కినట్లు సమాచారం. ఏజెంట్ చింగ్ అటాక్ అనే పేరుతో ఈ యాడ్ విడుదల కాగా.. చింగ్స్ దేశీ చైనీస్ అనే బ్రాండ్ ఈ యాడ్‌ని నిర్మించింది. ఇందులో రణ్‌వీర్ సింగ్ ఏజెంట్ చింగ్‌గా కనిపించగా.. శ్రీలీల ఏజెంట్ మిర్చిగా.. విలన్‌గా నటించిన బాబీ డియోల్ ప్రొఫెసర్ వైట్ నాయిస్ పాత్రలో కనిపించారు. ఇక ఈ యాడ్‌కి కోలీవుడ్ స్టార్ దర్శకుడు అట్లీ దర్శకత్వం వహించాడు. ఫుల్ యాక్షన్ ప్యాక్డ్‌గా సాగిన ఈ ట్రైలర్‌ను మీరు కూడా చూసేయండి.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,